



అనంతపురం/శ్రీ సత్యసాయి

తెలుగు జాతీయ దినపత్రిక

వార్త

గురువారం 29 జనవరి 2026 పేజీలు : 04


# మట్టి పై రైతులకే రూల్స్... తమ్ముళ్లకు నో రూల్స్

- రాష్ట్రంలో ఎక్కడా లేని విధంగా గోరంట్ల పెద్ద చెరువులో మట్టి తరలింపు
- టిప్పర్లు, జెసిబిల ద్వారా మట్టి తరలించడం సొమ్ము చేసుకోవడం మంత్రికే చెల్లు
- మంత్రి సవితమ్మ పై మాజీ మంత్రి ఉషశ్రీ చరణ్ తీవ్ర ఆరోపణలు



చెరువులో ధర్నా చేస్తున్న మాజీ మంత్రి

**గోరంట్ల జనవరి 28 ప్రభాత వార్త.**

చిరువైన కుంటైనా నది అయిన వంక అయినా సర్కార్ రూల్స్ రైతులకే తెలుగు తమ్ముళ్లకు కాదు అంటూ చెరువు మట్టిని కొల్లగొడుతూ జేబులో నింపుకుంటున్నారని తీవ్రస్థాయిలో ఆరోపించారు మాజీ మంత్రి వైసిపి జిల్లా అధ్యక్షురాలు ఉషశ్రీ చరణ్. అక్రమ ధనార్జనే ధ్యేయంగా రాష్ట్రంలో ఎక్కడ లేని విధంగా కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత పెనుగొండ నియోజకవర్గం శాసనసభ్యురాలు మంత్రి సవితమ్మ మట్టిని టిప్పర్లు, జెసిబిల ద్వారా భారీగా తరలిస్తూ గోరంట్ల పెద్ద చెరువును గుంతల మయం చేశారని,కోట్లు కొల్లగొడుతున్నారని మాజీ మంత్రి,జిల్లా వైసీపీ అధ్యక్షురాలు ఉషశ్రీ చరణ్ ఘాటుగా విమర్శలు చేశారు, ఈ సందర్భంగా బుధవారం గోరంట్ల పెద్ద చెరువును వైసీపీ నాయకులు కార్యకర్తలు తో చేరుకొని ప్లకార్డులు పట్టుకుని,బైఠాయించి నిరసన కార్యక్రమం నిర్వహించారు, కూటమి ప్రభుత్వంలో రోజురోజుకు ఇసుక మట్టి తరలిస్తూ చెరువులు కుంటలను కొల్లగొడుతున్నారని గుంతలమయంతో రూపురేఖలు మారిపోతున్నాయని ఆరోపించారు, అలాగే గోరంట్ల పెద్ద చెరువులో భారీగా మట్టి తరలిస్తూ కోట్లు కొల్లగొడుతున్నారని, రెవిన్యూ, పోలీసులు, ఇరిగేషన్,

మిగతా 4లో....

# జిల్లాలో 6175 కోట్ల పెట్టుబడులు

-13,426 మందికి ఉపాధి - జిల్లా కలెక్టర్ శ్యాంప్రసాద్




సూచనలు ఇస్తున్న జిల్లా కలెక్టర్ శ్యాంప్రసాద్, హాజరైన సంబంధిత శాఖల అధికారులు

**శ్రీసత్యసాయి జిల్లా, జనవరి 26, ప్రభాతవార్త ప్రతినిధి:**

శ్రీసత్యసాయి జిల్లాకు 15 సంస్థలు పెట్టుబ డులు పెట్టడానికి ముందుకు వచ్చాయని, 6,175 కోట్లు పెట్టుబడులు, 13,426 మందికి ఉపాధి కల్పించడానికి ముందుకు వచ్చినట్లు జిల్లా కలెక్టర్ శ్యామ్‌ప్రసాద్ తెలియజేశారు. బుధవారము, కలెక్టర్‌రేట్‌లోని మిని కాన్ఫరెన్స్ హాలు నందు జిల్లా పారిశ్రామిక ఎగుమతులు ప్రోత్సాహక కమిటీ (డిఐపిసి) సమీక్షా సమావేశమంను జిల్లా కలెక్టర్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భముగా జిల్లా కలెక్టర్ వివిధ శాఖల అధికారులతో చర్చించి త్వరతగతిన అనుమతులు మంజురు చేయాలని సూచించారు. ఇటీవల వైజాగ్ నందు జరిగిన పెట్టుబడుల సదస్సులో కుదిరిన ఒప్పందాల (ఎంఒయు) గురించి కలెక్టర్ సమీక్షించారు. త్వరతగతిన యూనిట్లకు భూమి పూజ చేసుకొని రెగ్యులర్ ఉత్పత్తిలోకి వెళ్లాలని కోరారు. జిల్లాలో అమలు అవుతున్న ఆర్ఎంపి అవగాహన కార్యక్రమములను కలెక్టర్ సమీక్షించి నిర్దేశించిన లక్ష్యాలను చేరుకోవాలని ఆదేశించారు. కేంద్ర ప్రభుత్వము ద్వారా అమలుఅవుతున్న పిఎంఇజిపి , పిఎం విశ్వకర్మ కార్యక్రమమాలపై ఆరాతీశారు. పమాదకరమైన పరిశ్రమలపై ఫ్యాక్టరీలు, కాలుష్యం మరియు ఫైర్ విభాగం తరచుగా తనిఖీ చేసి కాలుష్యాన్ని నియంత్రించాలని, ప్రమాదాలు జరగకుండా చూడాలని సూచించారు. ఇండస్ట్రియల్ డెవలప్మెంట్ పాలసీల కింద 16 యునిట్లకు, పెట్టుబడి రాయితీ, వడ్డి రాయితీ మరియు సేల్స్ టాక్స్ రాయతీలు మంజురుకు అనుమతించారు. ఈ కార్యక్రమములో పరిశ్రమల శాఖ జనరల్ మేనేజర్ జె.నాగరాజ,ఏపిఐఐసి జోనల్ మేనేజర్ నాగ కుమార్, జిల్లా నైపుణ్య అభివృద్ధి అధికారి హరికృష్ణ, లీడ్ డిస్టిక్ ఆఫీసర్, కర్మాగారాల శాఖ డిప్యూటీ చీఫ్ ఇన్స్పెక్టర్, జిల్లా ఉద్యాన శాఖ అధికారి, జిల్లా మార్కెటింగ్ శాఖ అధికారి, జిల్లా భూ గర్భ జలశాఖ అధికారి తదితర అధికారులు పాల్గొన్నారు.

# ఆగని దందా.. అడ్డుకునే దమ్ముందా..?



కొండుపల్లిలో ఖనిజ దోపిడీకి ఈ సొరంగాలే సాక్ష్యం

**ఖ'నిజం'పై కన్ను..అధికారులే దన్ను..!**

- నిబంధనలన్నీ హుళక్కే..సమన్వయం పడకే..!
- ఏ ప్రభుత్వమొచ్చినా మైనింగ్ మాఫియా షరా'మామూలే'.!
- ఏటా రూ. కోట్ల ప్రభుత్వాదానికి గండి..!



తనిఖీలకు వస్తారని పెట్టెలు తిప్పేసిన 'ఘనులు'

**తాడిపత్రి, జనవరి 28, ప్రభాతవార్త**

పెద్దవడుగూరు మండలం కొండుపల్లిలో రూ. కోట్లలో ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతున్న అక్రమ తవ్వకాలు, రవాణాను అడ్డుకోవడానికి తమకు పోలీసుల రక్షణ కావాలంటూ పోలీసు ఉన్నతాధికారులను సంబంధిత అధికారులు ప్రాధేయపడుతున్నారంటే ఇక్కడ మైనింగ్ మాఫియా ఏ స్థాయిలో వేళ్లూనుకుందో ఇట్టే అర్థం చేసుకోవచ్చు. తనకు సంబంధమే లేని సర్వే నం. 319-ఎ1, బి1లలోని భూమిలో ఓ అక్రమార్కుడు తవ్వకాలు సాగిస్తున్నాడని, తాఖీదులు జారీ చేసినా తవ్వకాలు ఆపడం లేదని ఓ గనుల శాఖ అధికారి ఆ క్షేత్రస్థాయికి వెళితే పోలీసుల ఎదుటే అతను చేసిన వీరంగం అంతా ఇంతా కాదు. యాడికి మండలానికి చెందిన మరో ఇద్దరు అక్రమాలఘనులు కొండుపల్లిలోని సర్వే నంబర్లు 688,697,698, 699లలోని సబ్‌డివిజన్‌ల భూమిలో ఏ మాత్రం అనుమతులు లేకుండా..గనుల శాఖకు చెందిన గనుల జాబితాలోనే లేకపోయినా 'పెద్దల' పేరు చెప్పుకుంటూ రెండు సొరంగాలు తవ్వి ఇప్పటి వరకు 8,000 టన్నులకు పైగా అక్రమంగా స్టీటైట్ తవ్వుకొన్నట్లు, రూ.1.60 కోట్లకు పైగా సొమ్ము చేసుకున్నట్లు వాదనలు వినిపిస్తున్నాయి. 693,694,695 తదితర సర్వే నంబర్లలోని ఓ గనికి 2022 మార్చి 21న 25,330 టన్నుల ఖనిజం నిబంధనలకు విరుద్ధంగా తరలించారని రూ. 6.41 కోట్లు జరిమానా విధించారు. ఈ గని యజమానులు రివిజన్‌కు వెళ్లడంతో గనులశాఖ ఈ గనిని నాట్ వర్కింగ్ జాబితాలో చేర్చినప్పటికీ తవ్వకాలు సాగుతూనే ఉన్నాయి. 24 గనుల్లో తవ్వకాలు నిలిచిపోయాయని గనులశాఖ పేర్కొంటున్నా 90 శాతం గనుల్లో తవ్వకాలు సాగుతూనే ఉండటం విశేషం. ఇలా చెప్పుకుంటూ పోతే కొండుపల్లిలో ఉన్న భూగర్భ గనుల యజమానుల్లో నలుగురైదుగురు మినహా ఏ ఒక్కరూ నిబంధనలు పాటించకుండా ఖనిజాన్ని దోచేస్తున్నారు. కనీసం ప్రభుత్వానికి చెల్లించాల్సిన రాయల్టీ సొమ్ము రూ.900 లు కూడా చెల్లించకుండా ట్రేడర్స్, అక్రమార్కులు కలసి ప్రభుత్వానికి పంగనామాలు పెడుతుంటే సంబంధిత అధికారులు చోద్యం చూస్తున్నారు. అధికారులు బుధవారం తనిఖీలకు వస్తున్నారని తెలుసుకొని దాదాపు 15 మంది ఘనులు తమ పెట్టెలను తిప్పేసి, తాళ్లను చుట్టేసి కార్మికులను కనపడకుండా చేయడం విశేషం.

**: ఏళ్లుగా వేళ్లూనుకున్న అక్రమాలు**

పెద్దవడుగూరు మండలం కొండుపల్లి గనుల్లో గత 20 ఏళ్ల నుంచి అక్రమాలు వేళ్లూనుకున్నాయి. ఇక్కడున్న భూగర్భ గనుల్లో విలువైన స్టీటైట్ ఖనిజం ఉండటంతో వక్రమార్గంలో సులువుగా సంపాదించవచ్చనే ఆశతో కొందరి అక్రమార్కుల కన్ను ఈ గనులపై పడుతోంది. అనుమతులు కొంత..అక్రమాలు భూగర్భమంతా అన్నట్లు భూగర్భంలో పక్కవాడి భూమిలోకి చొచ్చుకొని పోయి ఖనిజాన్ని తోడేయడం, పంచాయతీలు చేసుకోవడం, రాయల్టీలకు ఎగనామం పెట్టడం ఇక్కడ రివాజుగా మారింది. ఇక్కడున్న దాదాపు 42 భూగర్భ గనుల్లో ప్రమాదకర పరిస్థితుల్లో పనిచేయడానికి కడవు



అక్రమంగా తవ్వి నిల్వ ఉంచిన ఖనిజం



మృత్యుకుహరాన్ని తలపిస్తున్న భూగర్భ సొరంగం

చేతపట్టుకొని వస్తున్న దాదాపు 600 మంది కార్మికుల రక్షణను గనుల భద్రత శాఖ గాని, యజమానులు గాని ఏ మాత్రం పట్టించుకోవడం లేదు. ఏదైనా జరగరానిది జరిగితే సంబంధిత అధికారులు చేసే హడావుడిని తగ్గించడానికి వారి చేతులు తడిపి వీరి చేతులు దులుపుకుంటున్నారు. ఇక రాయల్టీల విషయంలో కొందరి అక్రమాలు చూస్తే సంబంధిత అధికారులకే మతి పోతోంది. ప్రభుత్వం నిబంధనలు కఠినతరం చేసేకొద్దీ అక్రమార్కులు వక్రమార్గాలు ఎంచుకుంటూ ప్రభుత్వానికి చెల్లించాల్సిన రాయల్టీ సొమ్మును దోచుకొని దాచుకుంటున్నారు. ఏ ప్రభుత్వం వస్తే ఆ ప్రభుత్వ పెద్దలను అడ్డం పెట్టుకొని ఖనిజ దోపిడీని యధేశ్చగా సాగిస్తున్నారు. కొందరు కొండుపల్లిలో దొంగల్లా

మిగతా 3లో....

## నాడు రాముడు దేవుడు అయితే

# ఈ కలియుగంలో మహాత్మా గాంధీ దేవుడు



ప్రజలతో కలిసి పాదయాత్రలో నడుస్తున్న మాజీ మంత్రి రఘువీరారెడ్డి

- దేశాన్ని గాంధీజీని వేరు చేయలేరు.
- రఘువీరా గాంధీజీ సందేశ యాత్ర ప్రారంభం
- స్వచ్ఛందంగా తరలివచ్చిన వందలాది మంది

**మడకశిర టౌన్ జనవరి 28 ప్రభాతవార్త**

గాంధీజీ యొక్క ఔనత్యాన్ని చాటి చెప్పడానికి కోసం కాంగ్రెస్ పార్టీ సి డబ్ల్యు సి మెంబర్ డాక్టర్ రఘువీరారెడ్డి బుధవారం నీలకంఠాపురం గ్రామంలో గాంధీజీ సందేశ పాదయాత్రను ప్రారంభించారు. యాత్రకు స్వచ్ఛందంగా వచ్చారు. పాఠశాలలో జెండా వందనం చేసి దేవాలయంలో పూజలు నిర్వహించి యాత్రను ప్రారంభించారు.నీలకంఠాపురం గోవిందపురం యు, రంగాపురం మీదుగా ఎంపీడీవో కార్యాలయం చేరుకోని ఎంపీడీవో కార్యాలయంలో గాంధీజీ విగ్రహానికి పూలమాలవేసి సిద్దార్థ పాఠశాలల బహిరంగ సభలో మాజీ మంత్రి రఘువీరారెడ్డి మాట్లాడుతూ: గాంధీజీని దేశాన్ని వేరు చేసే ప్రయత్నం దేశానికి హానికరమని పేర్కొన్నారు. ఆనాడు రాజు శ్రీరామచంద్రుని దేవుడుగా కొలిచే కలియుగంలో మహాత్మా గాంధీని దేవుడిగా భావించాలన్నారు. నేడు కొద్దిమంది సోషల్ మీడియాలో గాంధీజీని వక్రీకరిస్తుంటే చూసి తట్టుకోలేక భావితరాలకు గాంధీజీ యొక్క సందేశాన్ని తెలియజేయాలని ఉద్దేశంతోనే గాంధీజీ చేసిన త్యాగాన్ని ప్రజలకు చెప్పాలని ఈ పాదయాత్రకు సంకల్పించమన్నారు. దేశంలో 12 కోట్ల మంది నిరుపేదలు మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద లబ్ధి పొందుతుంటే అలాంటి పథకానికి మహాత్మా గాంధీ పేరు తొలగించి పథకాన్ని నిర్వీర్యం చేసి

మిగతా 3లో....



పాదయాత్రలో ప్రసంగిస్తున్న మాజీ మంత్రి రఘువీరారెడ్డి

# సంపాదించిన దానిలో కొంత దైవిక కార్యక్రమాలకు వినియోగించాలి

- అవధూత మైసూర్ దత్తపీఠాధిపతి శ్రీ గణపతి సచ్చిదానంద స్వామీజీ - శ్రీ అనఘా ఆత్రేయ దత్త పాదుకా క్షేత్రంలో సర్వ దేవతలకు ప్రత్యేక పూజలు

**పామిడి, జనవరి 28 ప్రభాతవార్త**

సంపాదన శాశ్వితం కాదని సంతోషమే జీవితం కావాలని ఎంత సంపాదించాం అన్నది ముఖ్యం కాదని సంపాదించిన దానిలో కొంత దేవాలయాల అభివృద్ధి, దైవిక కార్యక్రమాలకు వినియోగించాలని అవధూత మైసూర్ దత్తపీఠాధిపతి శ్రీ గణపతి సచ్చిదానంద స్వామీజీ హితబోధ చేశారు. పట్టణంలోని శ్రీ అనఘా ఆత్రేయ దత్త పాదుకా క్షేత్రాన్ని బుధవారం సందర్శించిన అవధూత మైసూర్ దత్తఫీఠాధిపతి శ్రీ గణపతి సచ్చిదానంద స్వామీజీ సర్వదేవతలకు ప్రత్యేక పూజలు, హారతలు చేపట్టి గురువుల మార్గదర్శకాన్ని అనుసరించి జీవించటమే సార్థక జీవితం అని సందేశాన్ని ఇచ్చారు. ఈసందర్భంగా భక్తులను ఉద్దేశించి స్వామీజీ మాట్లాడుతూ ఈలోకం నుండి ఏదీ మన వెంట తీసుకుపోమని అయినప్పటికీ బౌతిక సుఖసంతోషాల వెనుక పరితపిస్తూ

మిగతా 3లో...



భక్తులను ఉద్దేశించి మాట్లాడుతన్న అవధూత మైసూర్ దత్తపీఠాధిపతి శ్రీ గణపతి సచ్చిదానంద స్వామీజీ.

# బాలయ్య కృషితో వరదలా వస్తున్న ఫండ్స్

**రూ. 568 కోట్లతో హిందూపురం అభివృద్ధి**



**హిందూపురం జనవరి 27 ప్రభాతవార్త**

మునుపెన్నడు లేని విధంగా హిందూపురం నియోజకవర్గ అభి వృద్ధికి నిధులు భారీగా విడుదల అవు తున్నాయి. హ్యాట్రిక్ విజయాలతో పురం ఎమ్మెల్యేగా మూడోసారి గెలుపొందిన నందమూరి బాలకృష్ణ హిందూపురం అభివృద్ధిపై ఈసారి ప్రత్యేక ఫోకస్ పెట్టారు. వివిధ ప్రభుత్వ శాఖల ద్వారా పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో రోడ్లు, డ్రైనేజీలు, బ్రిడ్జిలు, పార్కులు, విద్య, వైద్య రంగాల్లో అభివృద్ధి పనుల కోసం రూ. 568 కోట్లు మంజూరు కాగా శరవేగంగా పనులు జరుగుతున్నాయి. సెక్రటేరియట్ లో సంబంధిత శాఖల వద్ద ప్రతిపాదనలను ఫాలోఅప్ చేసి నిధుల విడుదలకు ఓవైపు ఎమ్మెల్యే పిఏ వీరయ్య తన వంతు కృషి చేస్తుండగా అదే సమయంలో ఎమ్మెల్యే వ్యక్తిగత కార్యదర్శులు డాక్టర్ సురేంద్ర, శ్రీనివాసరావు, బాలాజీ సమన్వయం చేసు కుంటూ నియోజకవర్గం లో ప్రజా సంక్షేమం కోసం ఎక్కడెక్కడ అభివృద్ధి పనులు చేయాలి అన్న వాటిని గుర్తించి ఆ దిశగా సక్సెస్ అవుతున్నారని తెలుగుదేశం పార్టీ శ్రేణుల్లో హర్షం వ్యక్తమవుతోంది. ఏపీలో కూటమి ప్రభుత్వం ఏర్పడిన కేవలం 20 నెలల వ్యవధిలోనే హిందూపురం నియోజక వర్గానికి వివిధ ప్రభుత్వ శాఖల ద్వారా 568 కోట్ల రూపాయలు విడుదల కావడం హైలెట్ గా నిలిచింది. స్పెషల్ డెవలప్మెంట్ ఫండ్స్ హిందూపురం పట్టణంలో 92.5 కోట్ల రూపాయలతో పనులు చక చక జరుగుతున్న విషయం తెలిసిందే. మున్సిపాలిటీలోని 38 వార్డుల్లో రోడ్లు, డ్రైనేజీలు, సెంట్రల్ లైటింగ్ సిస్టం ఏర్పాటు అవుతున్నాయి. మున్సిపల్ చైర్మన్ రమేష్ కుమార్, కమిషనర్ మల్లికార్జున రైల్వే రోడ్డు విస్తరణ పనులను దగ్గరుండి పర్యవేక్షిస్తున్నారు. మరోవైపు అమృత్ 2.0 పథకం కింద కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల నిధులు 108 కోట్ల రూపాయలు మంజూరయ్యాయి. కొట్నూరు, శ్రీకంఠపురం చెరువులను వినూత్న పద్ధతి ద్వారా శుద్ధి చేయనున్నారు. ఇప్పటికే టెండర్ల ప్రక్రియ ముగిసింది. పట్టణంలో డ్రైనేజీ నీరు ఈ రెండు చెరువుల్లోకి ప్రధానంగా వస్తుంది. సివరేజ్ ట్రీట్మెంట్ ప్లాంట్ ను కొట్నూరు చెరువు ఎగువ ప్రదేశంలో 79 కోట్ల రూపాయల ఖర్చుతో నిర్మించ నున్నారు. ఈ ప్రక్రియ ద్వారా ఇకనుంచి చెరువుల్లోకి డ్రైనేజీ నీరు రాకుండా శుద్ధి చేయబడిన జలం మాత్రమే వస్తుంది. 29 కోట్ల రూపాయల వ్యయంతో శివారు ప్రాంతంలో నీటి సరఫరాకు కొత్తగా కనెక్షన్లు వేస్తారు. 2014 సంవత్సరంలో టిడిపి హయాంలో గొల్లపల్లి ప్రాజెక్టు ద్వారా కృష్ణా జలాలు హిందూపురం పట్టణానికి తరలించేందుకు ఎమ్మెల్యే బాలకృష్ణ 195 కోట్ల రూపాయలను విడుదల చేయించారు. ఈ ప్రాజెక్టు ద్వారా పట్టణానికి ప్రతిరోజు 33 ఎం.ఎల్.డి. కెపాసిటీ నీటిని తీసుకొచ్చేందుకు అనుమతి ఉంది. కానీ మున్సిపాలిటీ నిర్వహణలో ఓవర్ హెడ్ ట్యాంకులు, పైప్ లైన్ ల సామర్థం తక్కువగా కేవలం 10 ఎమ్మెల్డీలు స్థాయి మాత్రమే ఉండడంతో అంత మేరకే నీరు వస్తోంది. ప్రతిరోజు నీటినందించేందుకు యుఐడిఎఫ్ నిధుల కింద 116 కోట్ల రూపాయలు విడుదలయ్యాయి. త్వరలో టెండర్లు పిలవనున్నారు. ఉన్న పైప్ లైన్లు తొలగించి పెద్ద పైపులు వేయడం, 10 భారీ ఓవర్ హెడ్ ట్యాంకులను నిర్మించడం చేస్తారు. అదే విధంగా స్పెషల్ డెవలప్మెంట్ ఫండ్స్ కింద మరో 15 కోట్ల రూపాయలు ప్రభుత్వం మంజూరు చేసింది. ఈ నిధులతో విద్యుదీకరణ పనులు, తెలుగు తల్లి సర్కిల్ నుంచి ముదిరెడ్డిపల్లి వరకు రోడ్డు విస్తరణలో కొత్త రోడ్డు నిర్మాణానికి ఈ నిధులను ఖర్చు చేయనున్నారు. గణేష్ నిమజ్జనం జరిగే గుడ్డం శ్రీ రంగనాథ స్వామి ఆలయం కోనేరు పునర్నిర్మాణానికి ఆహుడా నుంచి 1.50 కోట్లు మంజూరు కాగా టెండర్లు పూర్తయ్యాయి. 2024లో ప్రభుత్వం ఏర్పడి తొలినాళ్లల్లో ఎన్ఆర్ఇజిఎస్ కింద 45 కోట్లు మంజూరు కాగా గ్రామాల్లో తారు రోడ్లు, లైట్లు విద్యుత్ స్తంభాలను వేశారు. తాజాగా 19.77 కోట్ల రూపాయలు ఎన్ఆర్ఈజీఎస్ కింద మరోసారి మంజూరయ్యాయి. నామినేషన్ ద్వారా పనులు చేసే సౌకర్యం ఉండడంతో 700 మంది....

మిగతా 3లో...



వివరాలు వెల్లడిస్తున్న వీరయ్య

# యువత ఆధ్యాత్మిక చింతన, సేవా గుణాన్ని పెంపొందించుకోవాలి




సమావేశంలో విజయానంద స్వామి మాట్లాడుతున్న దృశ్యం. చిత్రంలో గణపతి సచ్చిదానంద స్వామి

- అనంత వేదిక లో అనేక ఆధ్యాత్మిక కార్యక్రమాలు నిర్వహిస్తాం
- దత్త పీఠాధిపతి శ్రీ గణపతి సచ్చిదానంద స్వామీజీ పిలుపు
- అనంతపురంలో దత్త మందిరంలో కమ్యూనిటీ హాల్ ప్రారంభం

**అనంతపురం, జనవరి 28, (ప్రభాతవార్త బ్యూరో)**

మనదేశంలో యువత ప్రతి ఒక్కరూ ఆధ్యాత్మిక చింతనను పెంపొందించుకోవాలని, మారుతున్న కాలానికి అనుగుణంగా నేటి యువతలో మార్పు రావాలని, ప్రతి ఒక్కరిలో సేవా గుణం ఉండాలని మైసూర్ దత్త పీఠాధిపతి శ్రీ గణపతి సచ్చిదానంద స్వామీజీ పిలుపు నిచ్చారు . అనంతపురం నగరంలోని శ్రీ శ్రీ గణపతి సచ్చిదానంద స్వామీజీ ఆశ్రమం దత్త మందిరంలో నూతనంగా నిర్మించిన అనంత వేదిక కమ్యూనిటీ హాల్ ను బుధవారం

మిగతా 3లో....

# ఈ 8 ప్రశ్నలకు బదిలీవ్వు... షో చేయడం నీకే చెల్లు...

- కూటమి ప్రభుత్వంలో ఇసుక,మట్టి ఫ్రీగా ఇస్తున్నాం... అక్రమ రవాణా అంటున్నావు ఆధారాలు ఉన్నాయా.
- గోరంట్ల చెరువులోని మట్టి కలెక్టర్ అనుమతితో హైవే పనులకు వాడారు.
- మాజీమంత్రి ఉషశ్రీ వ్యాఖ్యలపై తీవ్రస్థాయిలో మండిపడ్డ టిడిపి మండల కన్వీనర్ బాలకృష్ణ చౌదరి

**గోరంట్ల జనవరి 28 ప్రభాత వార్త**

మండల కేంద్రంలో మాజీ మంత్రి ఉషశ్రీ షోపై గోరంట్ల మండల కన్వీనర్ బాలకృష్ణ చౌదరి ఆధ్వర్యంలో టీడీపీ కూటమి నేతల ప్రెస్ మీట్ నిర్వహించారు. ఈ సందర్భంగా టిడిపి మండల కన్వీనర్ బాలకృష్ణ చౌదరి మాట్లాడుతూ ఉషశ్రీ బుధవారం గోరంట్ల చెరువులోకి పోయి చెరువు పరిశీలించడం పేరుతో షో చేసిందే తప్ప ఇంకా ఏమీ లేదంటూ ఫైర్ అయ్యారు. గోరంట్లలో షో చేసి పెనుకొండకి వెళ్ళి భూమి పూజ చేశావు కదా! పెనుగొండలో హైవే పక్కన గుంతలతో కూడిన స్థలాన్ని కొనుగోలు చేశావు, ఆ గుంతలకి ఏ రైతు పేరు మీద

మిగతా 3లో....



సమావేశంలో మాట్లాడుతున్న టిడిపి నాయకులు

## కళ్యాణదుర్గంలో జరుగుతున్న అభివృద్ధిని ఓర్వలేకనే వైసీపీ విమర్శలు-టీడీపీ నాయకులు



ప్రజా వేదికలో మీడియాతో మాట్లాడుతున్న టిడిపి నాయకులు

కళ్యాణదుర్గం జనవరి 28 ప్రభాతవార్త

కళ్యాణదుర్గం నియోజకవర్గంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 20 నెలల్లోనే అభివృద్ధి పనులు వేగంగా జరుగుతుండటాన్ని ఓర్వలేక వైసీపీ నాయకులు విమర్శలు చేస్తున్నారని టీడీపీ నాయకులు మండిపడ్డారు. గత ఐదేళ్లలో దందాలు, అక్రమ వసూళ్లు, ఇసుక మాఫియా, అక్రమ కేసులతో ప్రజలను భయభ్రాంతులకు గురి చేసిన వైసీపీ, అభివృద్ధి విషయంలో పూర్తిగా విఫలమైందని ఆరోపించారు. కళ్యాణదుర్గం ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు కార్యాలయం ప్రజావేదికలో నిర్వహించిన మీడియా సమావేశంలో రాష్ట్ర వాల్మీకి కార్పొరేషన్ డైరెక్టర్ వైపీ రమేష్, మండల పార్టీ అధ్యక్షుడు గోళ్ళ వెంకటేషులు, టీఆర్ తిప్పేస్వామి, పాలబండ్ల శ్రీరాములు, ధనుంజయ, శివన్న, గాజుల శ్రీరాములు, రామరాజు, డిష్ మురళి, మారుతి కుమార్, క్లస్టర్ ఇంచార్జ్ మురళి పాల్గొన్నారు. ఈ సందర్భంగా గోళ్ళ వెంకటేషులు మాట్లాడుతూ బీటీపీ కాలువ పనులు జరుగుతుండటం వైసీపీ నాయకులకు కనిపించడం లేదా అని ప్రశ్నించారు. కాలువ వెంట పాదయాత్ర చేస్తానన్న రంగయ్య, చెరువులకు నీళ్లు రాకపోతే చెరువులో నిద్రపోతానన్న మాటలు ఏమయ్యాయని ఎద్దేవా చేశారు. గాజుల శ్రీరాములు మాట్లాడుతూ ఇంచార్జ్ పదవి కాపాడుకోవడానికే జిల్లాలోని ఇతర నియోజకవర్గాల నాయకులను తీసుకువచ్చి మాట్లాడిస్తున్నారని విమర్శించారు. రాయలసీమ ఎత్తిపోతల పథకం గ్రీన్ ట్రిబ్యునల్ అడ్డంకులకు కారణం వైసీపీ మాజీ ముఖ్యమంత్రి వైఫల్యమేనని అన్నారు. హంద్రీనీవా పథకం ఎన్టీఆర్ హయాంలోనే ప్రారంభమైందని గుర్తు చేశారు. ధనుంజయ మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వంలో కనీసం కొంతైనా అభివృద్ధి జరుగుతుందని భావించా మని, కానీ నేడు ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు చేస్తున్న పనుల వేగం చూసి వైసీపీకి ఓటేసినందుకు బాధపడు తున్నామని వైసీపీ నేతలే చెబుతు న్నారని అన్నారు. రామరాజు మాట్లాడుతూ ఇంచార్జ్ పదవుల కోసం వైసీపీ నేతలు పరస్పరం విమర్శలు చేసుకుంటున్నారని ఎద్దేవా చేశారు. బీటీపీ ద్వారా 114 చెరువులకు, ఆయకట్టు ప్రాంతాలకు కృష్ణా జలాలు తీసుకువచ్చేందుకు ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు, విప్ కాలువ శ్రీనివాసులు సమన్వయంతో కృషి చేస్తున్నారని తెలిపారు. పాలబండ్ల శ్రీరాములు మాట్లాడుతూ 2019- 2024 మధ్య జగన్‌ను తిట్టినవారే నేడు పదవుల కోసం భజన చేస్తున్నారని విమర్శించారు. వైపీ రమేష్ మాట్లాడుతూ 2014-2019 మధ్య బీటీపీ పనులకు చంద్రబాబు నాయు డు ప్రభుత్వం నిధులు మంజూరు చేసిందని, 2018లో భూమిపూజ జరిగి 30 శాతం పనులు పూర్తయ్యాయని తెలిపారు. వైసీపీ పాలనలో నిధులు విడుదల కాకపోవ డంతో పనులు నిలిచిపోయాయని, నేడు ఎమ్మెల్యేగా బాధ్యతలు చేపట్టిన అమిలినేని సురేంద్ర బాబు ప్రభుత్వ నిధులు లేకపోయినా పనులు ముందుకు తీసుకెళ్తున్నారని చెప్పారు. వైసీపీ నేతలు అనవసర విమర్శలు మానుకోకపోతే తగిన విధంగా సమాధానం ఇస్తామని, అభివృద్ధిపై చర్చకు తాము సిద్ధమని టీడీపీ నాయకులు స్పష్టం చేశారు.

## మద్యం సేవించి వాహనాలు నడపడం సరికాదు



రోడ్డు భద్రత తదితర అంశాలపై అవగాహన కల్పిస్తున్న పోలీసులు

డి.హిరెహాళ్ జనవరి 28 ప్రభాతవార్త

మద్యం సేవించి వాహనాలు నడపడం వల్ల అనర్థాలకు దారితీస్తుందని ప్రాణాలకు ముప్పు ఏర్పడే అవకాశం ఎక్కువగా ఉంటుందని ఎన్ వి ఐ విశ్వనాథరెడ్డి, ఎస్ ఐ గురు ప్రసాద్ రెడ్డి తో కలిసి వాహనదారులకు అవగాహన సదస్సు నిర్వహించారు. రోడ్డు భద్రత వారోత్సవాల్లో భాగంగా బుధవారం డి.హిరెహాళ్ మండల కేంద్రంలోని పాత పోలీస్ స్టేషన్ ఆవరణలో 150ఎ జాతీయ రహదారిపై పలు రకాల వాహనాల యజమానులు, వాహనాల చోదకులు, ప్రజలను సమావేశపరిచి డ్రైవింగ్ సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి ఎం వి ఐ, ఎస్ ఐలు క్షుణ్ణంగా అవగాహన కల్పించారు. ఈ అవగాహన సదస్సులో ప్రజలకు, ఆటో డ్రైవర్లకు డ్రైవింగ్ లైసెన్స్, వాహనాల ఇన్సూరెన్స్, హెల్మెట్ ధరించడం, సీటు బెల్ట్ ఉపయోగించడం లాంటి వాటిపై వారు వివరించారు. డ్రంకన్ డ్రైవింగ్ వలన కలిగే నష్టాలను, రోడ్ సేఫ్టీ గురించి ఆటో డ్రైవర్లకు వివరంగా తెలియపరచి విధిగా ఈ జాగ్రత్తలు పాటించాలని వారు సూచించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## పశు వైద్య శాలలో మందుల కొరత

కంబదూరు, జనవరి 28, ప్రభాతవార్త

కంబదూరు మండల కేంద్రంలోని పశు వైద్యశాలలో చాల రోజుల నుంచి మందుల కొరత నెలకొని ఉండటంతో పాడి పశు రైతులు బలిజ అంజినమ్మ, కోడిగుడ్డం అంజి బుధవారం పశు వైద్యశాల ఎదుట ఆందోళన వ్యక్తం చేశారు. వారు మాట్లాడుతూ అనారోగ్యంతో బాధపడుతున్న పశువుల కోసం మందులు తీసుకోవడానికి పశు వైద్యశాలకు వస్తే అవసరమైన మందులు అందుబాటులో లేకపోవడంతో రైతులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారాని తెలిపారు. మందులు లేవన్న కారణంతో పశువైద్య శాఖ సిబ్బంది బయట మెడికల్ షాపులకు రాసిచ్చే పరిస్థితి ఏర్పడిందన్నారు. దీంతో ప్రభుత్వ ఆసుపత్రిలో ఉచితంగా అందాల్సిన చికిత్స కోసం రైతుల జేబు లో నుంచి ఖర్చు పెట్టాల్సి వస్తుందని మండిపడ్డారు. మండల వ్యాప్తంగా ఉన్న చిన్న రైతులు గొర్రెలు ఆవులు పెంచుకునే పాడి పశువుల రైతులు మందుల కొరతతో నానా అవస్థలు పడుతున్నారన్నారు. తక్షణమే మందుల సరఫరా పునరుద్ధరించి, పశు వైద్యశాలలో పూర్తిస్థాయిలో సేవలందించాలని కోరారు. లేనిపక్షంలో పశు వైద్యశాల ఎదుట నిరసన చేపడుతామని పాడి పశువుల రైతులు హెచ్చరించారు. కంబదూరు పశుసంవర్ధక శాఖ ఏడి రమన్‌గత సంవత్సరం ఏప్రిల్ నుంచి కంబదూరు పశు వైద్యశాలకు కొన్ని మందులు సరఫరా కాలేదు. ప్రస్తుతం ఆస్పత్రిలో ఉన్న యాంటీ బయోటిక్స్, డి వార్మింగ్, జ్వర నివారణ మందులతో పశువులకు వైద్యం చేస్తున్నాము. మరికొన్ని అవసరమైన మందులు జాబితాను ప్రభుత్వానికి పంపామని మందుల సరఫరా కాగానే రైతులకు, పశువుల కాపర్లకు అందజేస్తాము.



పశు వైద్యశాల ఎదుట ఆందోళన వ్యక్తం చేస్తున్న పాడి పశు మహిళ రైతు

## కోతుల బెడదపై ఫిర్యాదులు.. బందించిన అధికారులు

బెలుగుప్ప, జనవరి 28 ప్రభాతవార్త

బెలుగుప్ప మండల కేంద్రంలో బుధవారం రోజు కోతులను పట్టుకుని 22 కోతులను బోన్‌లో బందించి అన్ని సౌకర్యాలు కలిగిన అటవీ ప్రాంతానికి తరలించారు. ఈ సందర్భంగా పంచాయితీ కార్యదర్శి మంజునాథ్ మాట్లాడుతూ.. బెలుగుప్ప మండల వ్యాప్తంగా గత నాలుగు నెలల నుంచి కోతులు విచ్చల విడిగా వ్యవహరిస్తూ వ్యాపారస్తులకు, ఇళ్లల్లోను విధ్వంసం సృష్టిస్తున్నట్లు పలు ఫిర్యాదులు అందడంతో వీటిని బంధించి అటవీ ప్రాంతాలో వదలేలా చర్యలు తీసుకున్నట్లు పంచాయితీ కార్యదర్శి మంజునాథ్ తెలిపారు.



బంధించిన కోతులు

## దృష్టి లోపాల వల్ల రోడ్డు ప్రమాదాలు



కార్యక్రమంలో మాట్లాడుతున్న మున్సిపల్ చైర్మన్ డి.ఇ రమేష్ కుమార్

హిందూపురం టౌన్ జనవరి 28 ప్రభాతవార్త

డ్రైవర్ల దృష్టిలోపం కారణంగా కూడా ప్రమాదాలు జరుగుతాయని డ్రైవర్ల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని హిందూపురం మున్సిపల్ చైర్మన్ డి.ఇ రమేష్ కుమార్ అన్నారు రోడ్డు భద్రత మాసోత్సవాలలో భాగంగా భాగంగా బుధవారం హిందూపురం ఆర్టీసీ డిపో వద్ద రవాణా శాఖ, రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో డ్రైవర్లకు ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించారు. ఈ వైద్య శిబిరంలో డ్రైవర్లకు ఉచితంగా కంటి వైద్య పరీక్షలు నిర్వహించారు. అనంతరం కార్యక్రమాన్ని ఉద్దేశించి హిందూపురం మున్సిపల్ చైర్మన్ డి.ఇ రమేష్ కుమార్, రవాణా శాఖ జిల్లా అధికారి కరుణ సాగర్ రెడ్డి, ఎమ్మెల్యే పి.ఎ వీరయ్య, ఆర్టీసీ డిపో మేనేజర్ శ్రీకాంత్, కంటి వైద్య నిపుణులు రాజశేఖర్ రెడ్డి, ఎంవిఐ ఉదయ్ కుమార్, ఇతర ఎంవిఐలు తదితరులు మాట్లాడుతూ డ్రైవింగ్ చేసేటప్పుడు ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని ప్రమాదాలు జరగకుండా తగు జాగ్రత్తలు పాటించాలని తెలిపారు. రోడ్డు ప్రమాదాలు జరగడం వల్ల ఎన్నో కుటుంబాలు రోడ్డున పడుతున్నాయని ఈ సందర్భంగా వారు తెలిపారు. రోడ్డు ప్రమాదాల నివారణ ప్రతి ఒక్కరి బాధ్యత అని తెలిపారు.

## కొల్లాపురమ్మ దేవిని దర్శించుకున్న మండల కన్వీనర్లు

బ్రహ్మసముద్రం జనవరి 29 ప్రభాతవార్త



కార్యకర్తలతో మాట్లాడుతున్న దృశ్యం

మండల పరిధిలోని ముద్దలాపురం గ్రామము నందు నిర్వహించు చున్న కొల్లాపురమ్మ జాతరకు శాసన సభ్యులు అమిలినేని సురేంద్ర బాబు ఆదేశాల మేరకు బ్రహ్మ సముద్రం మండల కన్వీనర్ పాల బండ్ల శ్రీరాములు. కుందిర్పి మండల కన్వీనర్ ధనుంజయ్ వీరిరువును. గ్రామస్తుల ఆహ్వానం మేరకు కొల్లాపురమ్మ అమ్మవారినిదర్శించుకుని అమ్మవారి కిపూజలునిర్వహించి ఆశీస్సులు అందుకునీ తీర్థ ప్రసాదాలు స్వీకరించారు వారికి గ్రామ ప్రజలు ఘనంగా స్వాగతం పలికారు గ్రామంలోని నాయకుల ఇళ్లకు వెళ్లి వారి కుటుంబ సభ్యులను బంధుమిత్రులను ఆప్యాయంగ పలకరించి వారి ఆతిథ్యం స్వీకరించారు ఈ కార్యక్రమంలో సింగిల్ విండో అధ్యక్షుడు అంకె ఓబులేసు, క్లస్టర్ ఇంచార్జి నాగరాజు, తదితర నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## విధులపట్ల నిష్పక్షపాతంగా వ్యవహరించాలి సిబ్బందిని హెచ్చరించిన డీఎస్పీ రవిబాబు

**శెట్టూరు పోలీస్ స్టేషన్ ను తనిఖీ చేసిన డిఎస్పీ రవిబాబు**

**స్టేషన్ పరిశుభ్రతపై అసంతృప్తి రికార్డుల నిర్వహణలోనూ అసహనం**

శెట్టూరు, జనవరి 28 ప్రభాతవార్త



రికార్డులను పరిశీలిస్తున్న డీఎస్పీ రవిబాబు.

శెట్టూరు పోలీస్ స్టేషన్ ను బుధవారం కళ్యాణదుర్గం డిఎస్పీ రవిబాబు ఆకస్మిక తనిఖీచేశారు. తొలుత పుష్పగుచ్చం తో యస్.ఐ.సుమన్ స్వాగతం పలికారు. పోలీసుల సిబ్బంది నుంచి గౌరవ వందనం స్వీకరించారు. తనిఖీకి ముందే డిఎస్పీ రవిబాబు చేతులమీదుగా పోలీస్ స్టేషన్ ఆవరణంలో మొక్కను నాటారు. అనంతరం 2023,2024,2025,మూడు సంవత్సరాలకు చెందిన పలు రికార్డులను పరిశీలించారు. అలాగే పెండింగ్ కేసులు, ముగిసిన కేసుల,ప్రస్తుతం జరుగుతున్న కేసుల వివరాలను యస్ఐ.సుమన్ ను అడిగి తెలుసుకున్నారు. అలాగే విధుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే చర్యలు తప్పవని సిబ్బందిని హెచ్చరించారు. ఈ సందర్భంగా డిఎస్పీ రవిబాబు మాట్లాడుతూ..వార్షిక తనిఖీల్లో భాగంగా స్టేషన్ ను తనిఖీ నిర్వహించామని అలాగే శాంతి భద్రతలకు కృషిచేయాలని డయల్100ఫిర్యాదులపై తక్షణమే స్పందించాలని సీసీకెమెరాలు ఆవస్యత గురించి ప్రజలకు వ్యాపారులకు అవగాహన కల్పించాలని సిబ్బందికి సూచించారు. స్టేషన్ పరిధిలో ఉన్న ప్రతి గ్రామంలోనూ ప్రజలకు అసాంఘిక కార్యకలాపాలు శాంతి భద్రతల పైఅవగాహన కల్పించి ప్రతి ఒక్కరినీ చట్టాలపై ఆవాహన పెంచి ఎప్పటికప్పు డుప్రజలను అప్రమత్తం చేయాలని సిబ్బందికి తెలిపారు. గ్రామాల్లో విస్తృత తనిఖీలు చేపట్టి పేకాట, మట్కా, కర్ణాటక మద్యం విక్రయం, దొంగతనాలు, కిడ్నాప్‌లు గంజాయి,ఆకతాయిలు బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించడం, గొడవలు సృష్టించడం లాంటి అవాంచనియ్య సంఘటనలు జరగకుండా చూడాలన్నారు. అనంతరం స్టేషన్ పరిసర ప్రాంతాలను పరిశుభ్రగా ఉంచుకోవాలని స్టేషన్ ఆవరణంలో ఉన్న చెత్తను తొలగించాలని సిబ్బందిపై అసంతృప్తి వ్యక్తం చేశారు అలాగే ఉన్న రికార్డుల నిర్వహణ కూడా అంతంత మాత్రమేనని సిబ్బంది పైఅసహనం వ్యక్తం చేశారు. ప్రతి ఒక్కరు విధులపట్ల నిష్పక్ష పాతంగా వ్యవహరిస్తూ ప్రజలకు సేవాలందించాలని డిఎస్పీ రవిబాబు పలు సూచనలు సలహాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



సిబ్బందికి పలు సూచనలిస్తున్న దృశ్యం

## ఈ పంట నమోదు వేగవంతం చేయండి

కంబదూరు, జనవరి 28, ప్రభాతవార్త



రైతులకు ఈ పంట నమోదు చేస్తున్న ఏవో మహేష్

ఈ పంట నమోదును వేగవంతం చేయాలని కంబదూరు మండలం వ్యవసాయ శాఖ అధికారి మహేష్ సూచించారు. మండల పరిధిలోని కురాకులపల్లి గ్రామంలో రైతులు సాగుచేసిన పంట పొలాలను క్షేత్రస్థాయిలో ఆయన పరిశీలించారు. స్వయంగా పొలాల వద్దకు వెళ్లి రైతులకు ఈ పంట నమోదు కార్యక్రమం ఏ విధంగా జరుగుతుందో రైతులను అడిగి తెలుసుకున్నారు. రైతులు సాగు చేసిన పంట వివరాలను ప్రభుత్వం ఇచ్చిన గడువు లోపు ఈ పంట నమోదు ప్రక్రియను పూర్తి చేయాలని రైతు సేవ కేంద్రం సిబ్బందిని ఆదేశించారు. అనంతరం చెన్నంపల్లి గ్రామంలో రైతులతో సమావేశం నిర్వహించి కొత్తగా పాసుపుస్తకాలు వచ్చిన రైతులు తప్పనిసరిగా రైతు విశిష్ట సంఖ్య నమోదు చేసుకోవాలని అవవాహన కల్పించారు. రైతు శిష్ట సంఖ్య ఆధారంగానే ప్రభుత్వ పథకాలు అందుతాయని మండల వ్యవసాయధికారి మహేష్ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారి , మల్లికార్జున , రైతు సేవ కేంద్రం సిబ్బంది అరవింద్, రైతులు పాల్గొన్నారు.

## వైభవంగా వినాయక ఆలయ వార్షికోత్సవం

హిందూపురం జనవరి 28 ప్రభాతవార్త



హోమం నిర్వహిస్తున్న దృశ్యం

విందావనపురం పట్టణంలోని శ్రీకంఠ పురంలో వెలసిన శ్రీ ఫలసిద్ధి వినాయక ఆలయ వార్షికోత్సవ వేడుకలు బుధవారం అత్యంత వైభవంగా నిర్వహించారు. వేకువజామునే గణపతికి పంచామృత అభిషేకాలు, ఫలాభిషేకాలు, ప్రత్యేక ద్రవ్యాలతో అభిషేకం నిర్వహించారు. వేదమంత్రోచ్చారణలమధ్య స్వామివారిని దర్శించుకోవడం భక్తులకు ఆధ్యాత్మిక అనుభూతిని మిగిల్చింది. లోక కళ్యాణార్థం, భక్తుల క్షేమంకోరి గణపతిహోమం, లక్ష్మీవినాయక హోమం నిర్వహించారు. పూర్ణాహుతి కార్యక్రమంతో హోమశాల భక్తిమయం అయ్యింది. వార్షికోత్సవంలో ప్రధాన ఘట్టమైన స్వామివారి కళ్యాణోత్సవం అత్యంత వైభవంగా జరిగింది. ముత్యాల తలంబ్రాలతో, మంగళ వాయిద్యాల మధ్య జరిగిన ఈ వేడుకను చూసి భక్తులు పులకించిపోయారు. ఈ పూజల్లో భక్తుల పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామి వారిని దర్శించుకున్నారు.

## పాస్టర్ల రౌడీయిజంపై చర్యలు తీసుకోండి

**విశ్వహిందూ పరిషత్ డిమాండ్**



వినతిపత్రం ఇస్తున్న విహెచ్‌పి నాయకులు

రాయదుర్గం జనవరి 28 ప్రభాతవార్త

రాయదుర్గం నియోజకవర్గం కనే కల్లు మండల పరిధిలోని అదిగానిపల్లి గ్రామంలో ఈనెల 26 గ్రామస్తులపై పాస్టర్లు చేసిన రౌడీయిజం పై చర్యలు తీసుకోవాలని రాయదుర్గం విశ్వహిందూ పరిషత్ నాయకులు పోలీసులకు విజ్ఞప్తి చేశారు బుధవారం ఈ మేరకు పోలీస్స్టేషన్లో ఫిర్యాదు చేశారు అమాయకులను ఆనారోగ్యం, పేదరికం అసరాగా మభ్య పెట్టి మత ప్రచారం చేస్తుండగా గ్రామస్తులు అడ్డుకొని ఇలా అమాయకులైన ప్రజలను మభ్య పెట్టి. ఆశ పెట్టి బలవంతంగా మత మార్పిడి చేయడం సరికాదని, అనుమతులు లేకుండా ప్రచారం చేయడం చట్టవిరుద్ధమని నచ్చచెప్పే ప్రయత్నం చేయగా తిప్పరెడ్డి అనే వ్యక్తి పై పాస్టర్ హరికృష్ణ, ప్రభుత్వ ఉపాధ్యాయుడిగా పని చేస్తున్న వినోద్, మరో ఇద్దరు కలిసి నా నా దుర్భాషలాడుతూ మా ఇష్టం వచ్చినట్లు చేస్తామని, మమ్మల్ని ఎవరు అడ్డుకోలేరని, కేకలు వేస్తూ రౌడీల్లా ప్రవర్తించడాన్ని విశ్వ హిందూ పరిషత్ తీవ్రంగా ఖండిస్తున్నది. పల్లెల్లో ఇష్టానుసారంగా తిరుగుతూ హిందూ దేవి దేవతలను కించ పరుస్తూ, అమాయకులను ప్రలోభాలకు గురి చేసి బలవంతపు మత మర్పిడులకు పాల్పడితే ప్రజలు ఉరుకోరని, తిరగబడి తన్ని తరిమే రోజులు దగ్గర పడ్డాయని విశ్వ హిందూ పరిషత్ పాస్టర్ లను హెచ్చరిస్తున్నది. మతం మారిన తరువాత కుడా హిందూ కుల ధృవీకరణ పత్రంతో కొనసాగడం సిగ్గులేని చర్యగా విశ్వ హిందూ పరిషత్ భావిస్తున్నది. చట్ట ప్రకారం మతం మార్చుకున్నాక తమ కుల ధృవీకరణ పత్రాన్ని మార్చుకోకుండా క్రిస్టియన్ లుగా కొనసాగుతూ నిజమైన దళితులకు అందాల్సిన రిజర్వేషన్ ఫలాలను దొడ్డి దారిలో అనుభవిస్తుండటం హేయమైన చర్య అని, ఆత్మా భిమానంతో హిందువుగానే కొనసాగే దళిత సోదరులకు దీని వల్ల తీవ్ర అన్యాయం జరుగుతుందని విశ్వ హిందూ పరిషత్ ఆందోళన వ్యక్తం చేస్తుందన్నారు రాజ్యాంగం కల్పించిన మత స్వేచ్చను చట్టానికి లోబడి వ్యవహరించాలని అలా కాకుండా మత ప్రచారం పేరుతో గ్రామస్తులపై దాడి చేయడం, రౌడీయిజం చేయడం మానుకోవాలని, లేని పక్షంలో విశ్వ హిందూ పరిషత్ గట్టిగా బుద్ధి చెబుతుందని వారు హెచ్చరించారు.

## లేపాక్షి మండలంలో పశువైద్య శిబిరం ప్రారంభం

లేపాక్షి, జనవరి 28 ప్రభాతవార్త



పాడిరైతులకు మందులు పంపిణీ చేస్తున్న దృశ్యం

లేపాక్షి మండల పరిధిలోని చోళసముద్రం గ్రామంలో బుధవారం పశువైద్య శిబిరాన్ని ఏడి వెనా వ్రాన్ రావు ప్రారంభించారు. రాష్ట్రవ్యాప్తంగా ఈ నెల 19 నుండి 31వ తేదీ వరకు పశువైద్య శిబిరాలు నిర్వహించాల్సి ఉంది. అయితే ఆలస్యంగా 28వ తేదీన మండలంలో పశువైద్య శిబిరాలు ప్రారంభించడం పట్ల పలువురు రైతులు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. ఈనెల 31వ తేదీలోపు మండల వ్యాప్తంగా పశువైద్య శిబిరాలు ఎలా పూర్తి చేస్తారని పలువురు పేర్కొన్నారు. బుధవారం నిర్వహించిన పశువైద్య శిబిరంలో పశు వైద్యులు జయశ్రీ 3140 గొర్రెలు, మేకలకు నట్టల మందును పంపిణీ చేశారు. అదేవిధంగా 213 ఆవులు, గేదెలకు నట్టల నివారణ మందును పంపిణీ చేసి, 14 ఆవులకు గర్భకోశ సమస్యల పరీక్షలను నిర్వహించారు. రాష్ట్ర నోడల్ అధికారి భూపాల్‌రెడ్డి, జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి శుభదాస్, డివిజనల్ పశుసంవర్ధక శాఖ అధికారి పెంచలయ్యలు పశువైద్య శిబిరాన్ని సందర్శించారు.

## షిరిడి సాయిబాబా ఆలయంలో భక్తిశ్రద్ధలతో మహా కుంభాభిషేకం..!

**- బాబా విగ్రహ ప్రతిష్టాపన జరిగి 24 సంవత్సరాలైన సందర్భంగా నిర్వహణ- షిరిడి బాబా విగ్రహానికి విశేష ద్రవ్యాలతో అభిషేకం, అలంకరణ, పూజలు- కొనసాగిన తులాభారం, భారీగా తరలివచ్చిన భక్తులకు అన్నదాన కార్యక్రమం**

ఉరవకొండ, జనవరి 28 ప్రభాతవార్త



మహా కుంభాభిషేక మహోత్సవానికి పవిత్ర గంగా జలాన్ని తీసుకెలుతున్న దృశ్యం



ఆలయ గోపుర ప్రధాన కళశానికి కుంభాభిషేకం నిర్వహిస్తున్న దృశ్యం

పట్టణంలోని షిరిడి సాయిబాబా ఆలయంలో స్వస్తిశ్రీ విశ్వావసునామ సంవత్సరం మాఘమాసం దశమి బుధవారం మహా కుంభాభిషేక మహోత్సవం భక్తిశ్రద్ధల నడుమ జరిగింది. ఆలయంలో షిరిడి సాయిబాబా విగ్రహ ప్రతిష్టాపన జరిగిన 24 సంవత్సరాలైన సందర్భంగా బాబా సేవా సమితి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించారు. మేళతాళాలు, మంగళవాయిద్యాల నడుమ పవిత్ర గంగాజలాన్ని కళశాలతో తీసుకొచ్చి వేదపండితుల మంత్రోశ్చరణల మధ్య ప్రధాన గోపుర కళశానికి కుంభాభిషేకాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా తెల్లవారుజాము నుండి షిరిడి సాయిబాబా మూలవిరాట్ (విగ్రహానికి) విశేష ద్రవ్యాలతో అభిషేకాలు, అలంకరణ, అర్చనలు, పూజలు కొనసాగాయి. తులాభార కార్యక్రమం నిర్వహించగా బాబుజీ అనే దాదాపు 80 సంవత్సరాల వయసుగల వృద్ధుడు 5 రూపాయల నాణెలతో స్వామి వారికి తులాభారం సమర్పించారు. స్విజర్లాండ్‌లో ఉండే తన కుమార్తె అల్లుడు దీపికా, విష్ణువర్ధన్ పేరుమీద మిడతల చంద్రమౌళి భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో షిరిడి సాయిబాబా ఆలయ సేవా సమితి బాధ్యులు వీరారెడ్డి, హేమాద్రి, సంజీవ, నరేష్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



స్వామివారికి 80 ఏళ్ల వృద్ధుడు తులాభారం సమర్పిస్తున్న దృశ్యం



ప్రత్యేకాలంకరణలో షిరిడి సాయిబాబా మూలవిరాట్

## రైతు సేవా కేంద్రాన్ని ఆకస్మిక తనిఖీ నిర్వహించిన జిల్లా వ్యవసాయ అధికారి



పొలం పిలుస్తోంది కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా అధికారి రవి

కనేకల్లు జనవరి 28 ప్రభాతవార్త

స్థానిక మండల వ్యవసాయ అధికారి వారి ఆధ్వర్యంలో మండలంలోని బ్రహ్మసముద్రం రైతు సేవ కేంద్రాన్ని జిల్లా వ్యవసాయ అధికారి అయిన ఎం రవి బుధవారం ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. అందులో భాగంగా పొలం పిలుస్తుంది కార్యక్రమం పాల్గొన్నారు ఈ కార్యక్రమంలో భాగంగా డి ఏ ఓ మాట్లాడుతూ రైతులు యూరియా అధికంగా పంటల మీద వాడడం ద్వారా భూస్వారాన్ని తగ్గుతుంది కావున యూరియా వాడకాన్ని తగ్గించి అవసరం మేరకు మాత్రమే వాడాలని అలాగే పచ్చ రొట్టెలు వాడకం ద్వారా కూడా పంటలకు నత్రజని అందుతుందని చెప్పడం జరిగింది అలాగే ప్రస్తుతం రబీ సీజన్లో పండించిన ప్రతి పంటను పరిశీలించి ఈ పంట నమోదు వివరాలను అడిగి తెలుసుకున్నారు. మండల వ్యాప్తంగా సాగులో ఉన్నటువంటి ప్రతి పంట వివరాలను ఈ పంటలో నమోదు చేసే విధంగా చర్యలు చేపట్టాలని ఆర్ఎస్కే సిబ్బందిని ఆదేశించడం జరిగింది అదేవిధంగా రైతులు కూడా ఈ పంట నమోదు చేయించుకొని ఆర్ ఎస్ కే సిబ్బంది ద్వారా ఈ కేవైసీ కూడా తప్పకుండా చేపించుకోవాలని రైతులకు అవగాహన కల్పించడం జరిగింది ఈ కార్యక్రమంలో స్థానిక మండల వ్యవసాయ అధికారి జగదీష్ బాబు మరియు ఆర్ఎస్కే సిబ్బంది గ్రామ రైతులు పాల్గొన్నారు అనంతరం కనేకల్ మండల కేంద్రంలో వ్యవసాయ ఒరి విత్తన ఉత్పత్తి కేంద్రం పొలాలను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో వారం సహాయ సంచాలకులు నారాయణ నాయక్ వ్యవసాయ అధికారి మహేష్ విస్తరణ అధికారి మణికంఠ తదితరులు పాల్గొన్నారు.

## అంగరంగ వైభవంగా శ్రీభద్రావతి భావనా రూషీంద్రుల కళ్యాణోత్సవం

## వేలాదిమంది భక్తుల మధ్య కళ్యాణోత్సవం





ప్రత్యేక ఆలంకరణలో భద్రావతి భావనా రుషీంద్రులు,కళ్యాణోత్సవాన్ని నిర్వహిస్తున్న అర్చకులు

ధర్మవరంటౌన్, జనవరి 28 ప్రభాతవార్త

పట్టణంలోని మార్కండేయ స్వామి ఆలయంలో శ్రీభద్రావతి భావనా రుషీంద్రుల 60వ కళ్యాణోత్సవాన్ని పద్మశాలీయ బహుత్తమ సంఘం ఆధ్వర్యంలో బుధవారం అర్చకులు అంగరంగ వైభవంగా నిర్వహించారు. ముందుగా స్వామివారిని పట్టువస్త్రాలు, వివిధ రకాల పూలతో అలంకరించి పూజలు చేశారు. అనంతరం అభిషేకాలు, వివిధ రకాల పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం నిర్వ విరించిన భద్రావతి భావనా రుషీంద్రుల కళ్యాణోత్సవాన్ని అర్చకులు వేదమంత్రోచ్చారణల మధ్య కమనీయంగా నిర్వహించారు ఈ కళ్యాణోత్సవానికి ధర్మవరం నియోజకవర్గ టీడీపీ ఇన్చార్జ్ పరిటాలశ్రీరామ్, జనసేన పార్టీ రాష్ట్ర ప్రధానకార్యదర్శి చిలకం మధుసూదన్‌రెడ్డి, బీజేపీ నియోజకవర ఇన్చార్జ్ హరీశ్ బాబులు హాజరై స్వామివారి కళ్యాణోత్సవాన్ని తిలకించి ప్రత్యేక పూజలు చేయించారు. ముందుగా మార్కండేయ స్వామికి ప్రత్యేకపూజలు చేయించారు. అనంతరం వారికి పట్టుశాలువాలతో సత్కరించారు. భక్తులు వేలాదిగా తరలివచ్చి కళ్యాణోత్సవంలో పాల్గొన్నారు. తదనంతరం అన్నదాన కార్యక్రమంలో వేలాదిగా భక్తాదులు పాల్గొని స్వీకరించారు సాయంత్రం ఉత్సవ మూర్తుల విగ్రహాలతో గ్రామోత్సవాన్ని నిర్వహించారు. గురువారం వసంతోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్టు పద్మశాలీయ బహుత్తమ సంఘం అధ్యక్షుడు పుత్తారుద్రయ్య, ఉపాధ్యక్షుడు జింకా నాగభూషణలు తెలిపారు. భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని పెద్దఎత్తున చేపట్టారు. ఈ కార్యక్రమంలో ఆసంఘం అధ్యక్షులు పుత్తారుద్రయ్య, ఉపాధ్యక్షులు జింకానాగభూషణ, ప్రధానకార్యదర్శి మెటికల బాలకుళ్లాయప్ప, కోశాదికారి వడుకుల భాస్కర్, సహాయ కార్యదర్శులు పోలంకి వెంకటరామయ్య, పోలంకి లక్ష్మీనారాయణ,బుదారవు శ్రీనివాసులు, తదితరులు పాల్గొన్నారు.







స్వామివారికి పూజలు చేయిస్తున్న పరిటాలశ్రీరామ్ , స్వామివారికి పూజలు చేయిస్తున్న చిలకం , స్వామివారికి పూజలు చేయిస్తున్న హరీశ్ బాబు

03ATP28_03ATP28.qxd 28-01-2026 PM 11:38 Page 1



## మామిడి తోటలకు రైతులు సస్యరక్షణ చర్యలు తీసుకోండి

### జిల్లా ఉద్యానవన శాఖ అధికారి చంద్రశేఖర్

అనంతపురం, జనవరి 28, (ప్రభాతవార్త బ్యూరో)

మామిడి తోటలు పూత దశలో ఉన్నందున.. ప్రస్తుత వాతావరణ పరిస్థితుల్లో బూడిద తెగులు, తేనె మంచు పురుగు మరియు ఇతర చీడపీడలు సోకకుండా రైతులు తగు జాగ్రత్తలు తీసుకోవాలని శ్రీ సత్యసాయి జిల్లా ఉద్యాన అధికారి చంద్రశేఖర్ పేర్కొన్నారు. జిల్లా కలెక్టర్ ఏ.శ్యాంప్రసాద్ ఆదేశాల మేరకు రైతులకు అవగాహన కల్పించేందుకు చర్యలు తీసుకోవడం జరుగుతోందని, ఈ మేరకు క్షేత్రస్థాయిలో తగు సూచనలు జారీ చేసినట్లు తెలిపారు.బూడిద తెగులు సోకిన తోటల్లో పువ్వు కాడలపై బూడిద ఏర్పడి పిందెలు పడకపోవడం జరుగుతుందన్నారు. దీని నివారణకు హెక్సా కోనజోల్ 2 మి.లీ. ఒక లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలని సూచించారు. అలాగే తేనె మంచు పురుగు మరియు ఇతర రసం పీల్చే పురుగులు గమనించినట్లయితే ఇమిడాక్లోప్రైడ్ 0.5 మి.లీ. లేదా థయామెథాక్సామ్ 0.3 గ్రాములు లేదా ఎథిప్రోల్ 1.5 మి.లీ. ఒక లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలని తెలిపారు. అలాగే పూత 75 శాతం వరకు వికసించిన దశలో ఎలాంటి చీడపీడలు గమనించని పరిస్థితుల్లో మందులు పిచికారి చేయ కూడదని స్పష్టం చేశారు. పిందెలు జొన్న గింజ, బఠాణీ లేదా గోలికాయ పరిమాణంలో ఉన్నప్పుడు రాలిపోతున్నట్లయితే ప్లానోఫిక్స్ 3 మి.లీ.ని 10 లీటర్ల నీటికి కలిపి పిచికారి చేయాలని సూచించారు. అలాగే పాదుల్లో తేమను గమనించి అవసరమైతే ఒక అరతడి ఇవ్వాలని తెలిపారు. వాతావరణ పరిస్థితులకు అను గుణంగా ఉద్యాన శాఖ సూచనలను పాటిస్తూ రైతులు ముందస్తు జాగ్రత్తలు తీసుకుని పంట ను కాపాడుకోవాలని జిల్లా ఉద్యా న అధికారి చంద్రశేఖర్ ఆ ప్రకటనలో కోరారు.



: జిల్లా ఉద్యానవన శాఖ అధికారి చంద్రశేఖర్

## గ్రంధాలయం నకు పుస్తకాలను విరాళంగా ఇచ్చిన విష్ణు ఐఎఎస్ అకాడమీ

### - గ్రూప్-2లో సెలెక్ట్ అయిన గ్రంధాలయాధికారి కిరణ్ కుమార్‌కు సత్కారం

అనంతపురం న్యూటౌన్, జనవరి 28 ప్రభాతవార్త

నేడు అనంతపురం లోని జిల్లా కేంద్ర గ్రంధాలయం నకు విష్ణు తెలీ అకాడమీ వారు గ్రూప్-1, ఐఎఎస్‌కు ప్రిపేర్ అయ్యే విద్యార్థుల సౌకర్యార్థం కావలసిన పుస్తకాలను ఒక సెట్ అనంతపురం జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ వడ్డే వెంకట్‌కి అందజేశారు. ఈ కార్యక్రమంలో గంగులకుంట రమణ రాష్ట్ర కురుబ సాధికార సమితి అధ్యక్షులు, జిల్లా గ్రంధాలయ సంస్థ కార్యదర్శి రమ మేడం పాల్గొన్నారు.

**గ్రూప్-2లో సెలెక్ట్ అయిన గ్రంధాలయాధికారి కిరణ్‌ను సన్మానించిన గ్రంధాలయ సంస్థ చైర్మన్ వడ్డే వెంకట్ :** ఇటీవల జరిగిన గ్రూప్2 పరీక్షలలో అనంతపురం జిల్లా గ్రంధాలయం సంస్థ లో గ్రంధాలయాధికారి గా విధులు నిర్వహిస్తూ గ్రూప్ 2 లో పాస్ అయ్యి ఆంధ్రప్రదేశ్ సచివాలయం నందు ఉద్యోగం పొందిన కిరణ్ కుమార్ ను అనంతపురం జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ వడ్డే వెంకట్, పి రమ కార్యదర్శి గ్రంధాలయ సంస్థ, డిప్యూటీ లైబ్రేరియన్ పి కమ్మన్న, సహా గ్రంధాలయా ధికారి డి గోవిందు, సీనియర్ అసిస్టెంట్ రాజు స్టాఫ్ రామాం జినమ్మ, బాలచంద్ర, జీవన తదితరులు ఘనంగా సన్మానించారు.



గ్రూప్-2కు సెలెక్ట్ అయిన అధికారిని సత్కరిస్తున్న దృశ్యం

## భక్తులకు మెరుగైన సౌకర్యాలు కల్పించాలి - ఆర్డీవో కేశవనాయుడు

బుక్కరాయసముద్రం జనవరి 28 ప్రభాతవార్త

శ్రీ కొండమీదవేంకటరమణస్వామి బ్రహ్మోత్సవాల్లో ముఖ్యమైన రథోత్సవం ఫిబ్రవరి 1న జరుగును ఈ రథోత్సవంలో భక్తులకు మెరుగైన సౌఖ్యర్యాలు కల్పించాలని అనంతపురం ఆర్డీవో కేశవనాయుడు అన్నారు.బుధవారం బుక్కరాయసముద్రం మండల కేంద్రంలోని దేవరకొండ సమీపంలో ఎమ్మెల్యే బండారు శ్రావణీశ్రీ ఆదేశాలమేరకు మండలస్థాయి అధికారులతో ఆర్‌డివో కేశవనాయుడు అధ్యక్షతన సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగ ఆయన మాట్లడుతూ రథోత్సవం రోజు భక్తులు ఎలాంటి ఇబ్బందులు పడకూడదని వాటికి తగిన ఏర్పాట్లు చేయాలని సంబందిత పంచాయితీరాజ్,ఆర్‌డబ్ల్యూయస్, పోలీసు శాఖను కోరారు.వారితోపాటు వివిద శాఖల అధికారులు అందరు వారికి కేటాయించిన పనులను వేగవంతం చేయాలన్నారు.ముఖ్యంగా వచ్చే భక్తులకు తాగునీరు,మరుగుదొడ్లు,అందుబాటులో ఉండాలన్నారు.ఈ కార్యక్రమంలో ఆయనతోపాటు దేవాదాయశాఖ ఇవో సాకే రమేష్‌బాబు,ఎంపీపీ దాసరిసు నీత,ఆలయ ధర్మకర్త నారాయణ స్వామి, పొడరాళ్ళ రవీంద్ర, ఓబుల పతి,బుల్లే నారాయణస్వామి, తహశీల్దార్ శ్రీధర్‌మూర్తి,ఈఓఆర్‌డి సదాశి వా,వైద్యాదికారి స్వాతిలక్ష్మి, సిహెచ్‌ఓ మోహన్‌కుమార్,ఆర్‌డబ్ల్యూయస్ ఎఇ నాగేంద్ర,మండల వ్యవసాయాధికారి శ్యామ్‌సుందర్‌రెడ్డి,బుక్కరాయసముద్రం పంచాయితీ సెక్రటరీ టి. పెద్దశ్రిని వాసులు,ఎపిఒ సుజాత, ట్రాన్స్‌కో ఎఇ ప్రతాఫ్‌కుమార్, తోపాటు వివిదశాకల అధికారులు ఆలయకమిటీ సభ్యలు తదితిరులు పాల్గొన్నారు.



మాట్లడుతున్న ఆర్డీవో కేశవనాయుడు

## ఆగని దందా..అడ్డుకునే దమ్ముందా..!

**( మొదటి పేజీ తరువాయి )** బయట దొరల్లా వ్యవహరిస్తున్నారని విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

**:సమన్వయానికి సమూల సమాధి**

కొండుపల్లిలో సాగుతున్న ఖనిజ అక్రమ తవ్వకాలపై పటిష్ఠ పర్యవేక్షణ సాగాలంటే సంబంధిత శాఖల మధ్య సమన్వయం ఉంటేనే అడ్డుకట్ట పడేది. రూ. కోట్లలో ప్రభుత్వానికి ఆదాయాన్నిచ్చే ఇక్కడి విలువైన ఖనిజం పట్ల ఏ శాఖా పూర్తి స్థాయిలో దృష్టి సారించడం లేదు. ఆయా గనుల భూములను సర్వే చేసి ఎన్‌వోసీ ఇచ్చే రెవెన్యూ శాఖ, గనులకు అనుమతిచ్చే గనులు భూగర్భ శాఖ, కార్మికులు, పరిసరాల రక్షణను పర్యవేక్షించే గనుల భద్రతా శాఖ, పర్యావరణాన్ని, కాలుష్యాన్ని పట్టించుకునే కాలుష్య నియంత్రణ మండలి, ప్రమాదాలు జరిగితే కేసులు నమోదు చేసి కట్టడి చేయాల్సిన పోలీసు శాఖ..ఇలా అన్ని శాఖల మధ్య కొరవడిన సమన్వయం అక్రమార్కులకు వరంగా మారింది. అడిగేదెవరు..ఆపేదెవరు అన్నట్లు కొందరు అక్రమార్కులు తమ అక్రమ సంపాదనతో అడ్డదారి తొక్కే అధికారులకు ఎరవేసి తమ పబ్బం గడుపుకుంటున్నారు. భూగర్భంలో హద్దులు దాటి ఎవరు..ఎక్కడి వరకు తవ్వుకుంటున్నారో పర్యవేక్షించే అధికారులు గాని, నిబంధనలు పాటించని గనుల్లో ప్రమాదాలు జరిగినప్పుడు తవ్వకాలు పునరావృతం కాకుండా

నిబంధనలు పక్కా అమలయ్యేలా చూడాల్సిన అధికారులు గాని, తవ్వకాలు, రవాణా నిక్కచ్చిగా జరుగుతోందా లేదా అని చూసే గనుల శాఖ, నిఘా అధికారులు గాని కంటికి కనిపించకపోవడంతో విలువైన ఖనిజం అక్రమార్కులకు కాసులు కురిపిస్తోంది.

**: ప్రభుత్వ ఆదాయాన్ని పెంచడమే లక్ష్యం-వరప్రసాద్ రెడ్డి, సాంకేతిక సహాయకులు, గనుల శాఖ.తాడిపత్రి**

జరిమానాకు గురవడం ఆలస్యం కావచ్చేమో గాని గనుల తవ్వకాల్లో అక్రమాలకు పాల్పడిన ఏ ఒక్కరూ తప్పించుకోలేరు. ఏదో ఒక రోజు విజిలెన్స్ దృష్టిలో పడటం ఆరింతల జరిమానా కాకపోయినా ఒకింతైనా తోలుకున్న ఖనిజానికి జరిమానా చెల్లించాల్సి రావడం తప్పదు. మేము ఇటీవల తనిఖీలకు వెళ్లినప్పుడు రమణ, శివ అనే వ్యక్తులు ఒక పెద్దాయన పేరు చెబితే..ఆయన పేరు ఎందుకు చెప్పుకుంటారు..ఆయన గనులే పక్కాగా ఉన్నప్పుడు మీలాంటి వారిని ఎందుకు ప్రోత్సహిస్తారని మందలించాం. ఇప్పుడు పక్కాగా తవ్వకాలు చేసుకుంటే భవిష్యత్తులో జరిమానాల నుంచి తప్పించుకోవచ్చనే అవగాహన యజమానుల్లో పెరిగితే తప్పులకు తావుండదు.

**: ఉన్నతాధికారులు చూసుకుంటారు..-ఓబుళరెడ్డి, ఏడీఎంజీ, తాడిపత్రి.** మేము తనిఖీలకు వెళ్లినప్పుడు ఏవైనా తప్పులు దొరికితే తాఖీదులు మాత్రమే ఇస్తాం. మిగతాదంతా ఉన్నతాధికారులే చూసుకుంటారు. ఎందుకంటే వారికి అనుమతులు ఇచ్చేది ఉన్నతాధికారులే కదా.

## గాంధీజీని కీర్తించాలి నాడు రాముడు దేవుడు అయితే ఈ కలియుగంలో మహాత్మా గాంధీ దేవుడు

**( మొదటి పేజీ తరువాయి )** ప్రజలను నిరుద్యోగులను చేసేందుకు ప్రభుత్వం ప్రయత్నిస్తుందన్నారు. గాంధీజీ పేరు చెప్పుకొని రెండు పూటలా భోజనం చేసే ఉపాధి హామీ కూలీలు చేయడమే ఈ పేరుతో ప్రయత్నం అన్నారు. ప్రపంచ దేశాల సైతం మేధావులు సైతం జన్మదిన ప్రపంచ శాంతి దినంగా. రాజకీయ పార్టీలకు సైదాంతిక విభేదాలు ఉండవచ్చు కానీ స్వతంత్ర భారతదేశంలో గాంధీ సిద్ధాంతాలు భావితరాలకు అవసరమని చెప్పా రు .గాంధీ మహాత్ముడు ఆనాడే గాంధీ మహాత్ముడు సమ సమానత్వం కోసం అందరూ సమానులే అన్న సాధించిన స్వాతంత్రం నేడు భావితరాల వారు ముందుకు తీసుకువెళ్లాలని అవసరం ఉంది. స్వాతంత్ర సమరయోధుల కుటుంబంలో జన్మించిన నేను మహాత్మా తన లక్ష్యంగా భావించి నేడు ఈ చిన్న ప్రయత్నాన్ని ప్రారంభించాను అని అన్నారు. సిద్ధాంతాలకు గాంధీజీని అవమానపరిచే విధంగా ఎలాంటి ఆరోపణలు చేసిన భవిష్యత్తులో వీటిని ఎదుర్కోవాల్సిన అవసరం కూడా ఉందని గాంధీ యిజాన్ని భావి తరాలకు అందిస్తామని ఈ సందర్భంగా ఆయన సందేశం ఇచ్చారు. మనమందరం ఆరాధించాలి అందుకోసమే అతను జాతిపిత అయినాడు 40 కోట్ల మంది భారతీయులు మేలుకొలిపి దండయాత్ర కానీ ఉప్పు సత్యాగ్రహాలు కానీ పుట్టింటి ఉద్యమం కానీ సహాయం నిరాకరణ కానీ సత్యమే నా ఆయుధమని పరమధర్మమని నడిపించిన పుణ్యభూమిగా భారతదేశాన్ని నిలిపిన వ్యక్తి మహాత్మా గాంధీ అని కొనియాడారు. అందరూ మహాత్మా గాంధీ వారసులమే ప్రపంచంలోనే శక్తివంతులమని బ్రిటిష్ వాడిని అహింస సత్యమని మాటలతో కట్టిపడేసి దేశం నుంచి బయటికి పంపిన మహనీయుడు మహాత్మా గాంధీ. ప్రపంచంలోనే ఏ దేశానికి అటువంటి మహత్తర శక్తివంతమైన రాజ్యాంగం మనకు వచ్చిందంటే అది గాంధీజీ నిర్ణయం అన్నారు. ఓ పక్క బాధ మరో పక్క బాధ్యత బాధ ఏమిటంటే మహాత్మా గాంధీని నేడు మహాత్మా గాంధీని అతని వల్ల నష్టం జరిగిందని విష ప్రచారం చేయడం ఇది ఏమాత్రం దేశానికిమంచిది కాదని అన్నారు. గాంధీ యొక్క సిద్ధాంతాలను ముందుకు తీసుకెళ్లే విధంగా బాధ్యత తీసుకుంటామన్నారు.140 కోట్ల మంది జనాభా ఉంది. అన్ని రాజకీయ పార్టీలకు ఉంది ప్రతి ఒక్కరికి బాధ్యత ఉంది అటు వంటి మహనీయులు మహనీయుడిని తులనాడుతుంటే ఆపే ప్రయత్నమే ఈ పాదయాత్ర నాకు మరింత బాధ్యత ఉందని అన్నారు. మన మందరం గాంధీజీని ఆరాధించాలి అందుకోసమే అతను జాతిపిత అయినాడు 40 కోట్ల మంది భారతీయులు మేలుకొలిపి ఉప్పు సత్యాగ్రహాలు కానీ క్విట్ ఇండి యా ఉద్యమం కానీ సహాయం నిరాకరణ కానీ సత్యమే నా ఆయుధ మని పరమధర్మమని నడిపించిన పుణ్యభూమిగా భారతదేశాన్ని నిలిపిన వ్యక్తి మహాత్మా గాంధీ అన్ని కొనియాడారు అందరూ మహాత్మా గాంధీ వారసలమే ప్రపంచంలోనే శక్తివంతలమని బ్రిటిష్ వాడిని అహింస సత్యమని మాటలతో కట్టిపడేసి దేశం నుంచి బయటికి పంపిన మహనీయుడు మహాత్మా గాంధీ. ప్రపంచంలోనే ఏ దేశానికి ఇదే అటువంటి మహత్తర శక్తివంతమైన రాజ్యా ంగం మనకు వచ్చిందంటే అది గాంధీజీ నిర్ణయం అన్నారు. ఈ పాదయా త్రలో మాజీ మాజీ పీసీసీ అధ్యక్షుడు గిడుగు రుద్రరాజు రాష్ట్ర కాంగ్రెస్ అధికార ప్రతినిధి రామకృష్ణ మాజీ ఎమ్మెల్యే సుధాకర్ ఏపీసీసీ మెంబర్ కెటి శ్రీధర్ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు కోట సత్యం కాంగ్రెస్ నాయకులు శంకర్. మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ ప్రభాకర్ రెడ్డి. మండల కన్వీనర్ మంజునాథ్. డాక్టర్ రవి శంకర్. మహిళలు.కార్యకర్తలు. నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## బాలయ్య కృషితో వరదలా వస్తున్న ఫండ్స్

**( మొదటి పేజీ తరువాయి )** టిడిపి కార్యకర్తలకు ఈ పనులను కేటాయించారు. పట్టణంలోని సూరప్పకుంట ఫారెస్ట్ విభాగం పరిధిలో ఉండగా ఎకో పార్క్ ఏర్పాటుకు 10 కోట్ల రూపాయలు ప్రభుత్వం మంజూరు చేసింది. ఇప్పటికే కన్సల్టెన్సీ డిపిఆర్ సిద్ధమైంది. చెరువు కట్ట చుట్టూ 4.5 కిలోమీటర్లు బండ్ నిర్మాణం, ఐ లాండ్ ఏర్పాటు చేసి ఫుడ్ కోర్టులు మొదలగునవి నిర్మిస్తారు. కాగా జిల్లా కలెక్టర్ ప్రత్యేకంగా 4.15 కోట్ల రూపాయలు మంజూరు చేయగా కనెక్టివిటీ లేని నాలుగు గ్రామాలకు రోడ్లు ఇతర అభివృద్ధి పనులు చేయనున్నారు. ఆర్ అండ్ బి శాఖ ద్వారా 70 కోట్ల రూపాయలు మంజూరు అయ్యాయి. స్థానిక ఎంపీడీవో కార్యాలయం వద్ద కొట్నూరు మరువ, సూగూరు, కొడికొండ, పోచనపల్లి, పులమతి చెరువు మరువ పారే ప్రదేశాల్లో బ్రిడ్జిలు నిర్మించనున్నారు. పంచాయతీరాజ్ కింద మూడు మండలాల్లో రోడ్ల నిర్మాణానికి 25 కోట్ల రూపాయలు విడుదలయ్యాయి. ఆర్డబ్ల్యూఎస్ విభాగం కింద అంగన్వాడి పాఠశాలల్లో 10.5 కోట్ల రూపాయల వ్యయంతో భవనాల నిర్మాణం మరుగుదొడ్ల సౌకర్యం కల్పిస్తున్నారు. కేజీబీవీ పాఠశాలలో అదనపు భవనాల కోసం 6 కోట్లు మంజూరయ్యాయి నియోజకవర్గంలో 10 చోట్ల మినరల్ వాటర్ ప్లాంట్ ల ఏర్పాటుకు ఇటీవలే 50 లక్షల రూపాయలు రాష్ట్ర ప్రభుత్వం కేటాయించింది. కాగా ప్రతి పంచాయతీలో అభివృద్ధి పనులు చేసేందుకు ఇప్పటిదాకా 18 కోట్ల రూపాయలు మంజూరైనట్లు తెలిపారు. 11.50 కోట్ల ఖర్చుతో 5 విద్యుత్ సబ్స్టేషన్లను నిర్మించారు. ప్రభుత్వ ఆసుపత్రిలో కొత్తగా పోస్టుమార్టం గది నిర్మాణానికి 50 లక్షల రూపాయలు విడుదలయ్యాయి. సర్వ శిక్షణ అభయాన్ ద్వారా 30 పాఠశాలల్లో వసతుల కల్పనకు రూ. 15 కోట్లు మంజూరయ్యాయి. మరోవైపు చాలా ఏళ్లుగా పట్టు రైతులు పెండింగ్ లో ఉన్న ఇన్సెంటివ్ బకాయిలు 54 కోట్ల రూపాయలు కోసం పోరాటాలు చేస్తుండగా ఎమ్మెల్యే బాలకృష్ణ చొరవతో 14 కోట్ల రూపాయలు తాత్కాలికంగా విడుదల చేశారు. అదేవిధంగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పట్టుగూళ్ల మార్కెట్ నూతన భవన నిర్మాణానికి 8 కోట్లు విడుదల చేయగా ఫిబ్రవరి నెలలో ఎమ్మెల్యే భూమి పూజ చేయనున్నారు. ఆర్డీవో కార్యాలయ ం సమీపంలోని సాంఘిక సంక్షేమ ఆశ్రమ పాఠశాల ఆధునికరణకు రూ. 1.50 కోట్లు, నందమూరి నగర్ లో గురుకుల పాఠశాలకు రూ. 2.50 కోట్లతో ప్రతిపాదనలను పంపారు. హిందూపురం ట్రాఫిక్ కష్టాలు తొలగిం చేందుకు 28 కిలోమీటర్ల ఔటర్ రింగ్ రోడ్డు ఏర్పాటుకు ప్రత్యేకంగా నిధు లు విడుదల చేయాలని ఎమ్మెల్యే బాలయ్య ఢిల్లీ వెళ్లి కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ కి వినతిపత్రం ఇచ్చారు. అందుకు ప్రతిపాదనలు పంపాలని ఏపీ ప్రభుత్వాన్ని కేంద్ర మంత్రి కోరారు. స్థానిక జిల్లా స్థాయి ప్రభుత్వ ఆసుపత్రిలో పీఎం ఆయుష్మాన్ భవ పథకం కింద ఎం సి హెచ్ భవనం పైన క్రిటికల్ కేర్ యూనిట్ నిర్మాణం పనులు ముగింపు దశకు చేరుకున్నా యి. ప్రాణాపాయ స్థితిలో ఉన్న వారికి అత్యవసర వైద్యం కోసం ఇతర ప్రాంతాలకు రెఫర్ చేయకుండా ఇక్కడే వైద్య సౌకర్యాలు అందించనున్నారు. ముఖ్యంగా స్పెషల్ గ్రేడ్ మున్సిపాలిటీ హోదా కలిగిన హిందూపురం పురపాలక సంఘం నూతన భవన నిర్మాణానికి(సెల్లార్ జి ప్లస్ టు) రూ.17 కోట్లతో ప్రతిపాదనలు పంపగా ఈ బడ్జెట్లో ప్రభుత్వం నిధులు మంజూరు చేయనుందని పిఏ వీరయ్య తెలిపారు. కొత్తగా నియోజకవర్గంలో ఆరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు మంజూరయ్యాయి. లేపాక్షి నుంచి రాష్ట్ర సరిహద్దు నగరగేరకు వెళ్లే రోడ్డు విస్తరణ, మరువ కొత్తపల్లి రోడ్డు విస్తరణ పనులు కూడా ఉన్నాయి. హంద్రీ నీవా పథకం ద్వారా చెరువులు నింపే ప్రక్రియ హిందూపురం మండలంలో తొలుత చేపట్టగా ప్రస్తుతం లేపాక్షి తదుపరి చిలమత్తూరు చెరువులను నింపేందుకు చర్యలు తీసుకుంటున్నారు.

### రాష్ట్రస్థాయి కుస్తీ పోటీలను ఓవరాల్ ఛాంపియన్ షిప్ సాధించిన జిల్లా క్రీడాకారులు - అభినందించిన ఉన్నతాధికారులు



విజేతలను సన్మానిస్తున్న డిఎస్‌డిఓ మంజుళ

అనంతపురం సిటీ, జనవరి 28 ప్రభాతవార్త

రాష్ట్రస్థాయి కుస్తీ పోటీలలో సీనియర్, జూనియర్ ఓవరాల్ ఛాంపియన్ షిప్‌ను జిల్లా క్రీడాకారులు సాధించారు. ఈ నెల 25, 26న చిలకలూరుపేటలో జరిగిన రాష్ట్రస్థాయి కుస్తీ పోటీలలో జిల్లా క్రీడాకారులు మొదటి స్థానాన్ని సాధించారు. సీనియర్ మహిళ విభాగంలో వినీల 45 కెజిలలో సిల్వర్, వాణి గోల్డ్ మెడల్, గౌతమి, నందినీలు బ్రాంచ్ మెడల్స్‌ను సాధించారు. సీనియర్ బాలుర విభాగంలో బాలకుళ్లాయి, నారాయణ స్వామిలు సిల్వర్ మెడల్, రాఘవేంద్ర, నవీన్‌నాయక్‌లు గోల్డ్ మెడల్, మౌలేశ్వర్, నాగరాజులు బ్రాంజ్ మెడల్, ప్రకాష్‌రెడ్డి, చంద్రకాంత్, హామాన్‌వలిలు సిల్వర్ మెడల్స్ సాధించారు. జూనియర్ బాలికల విభాగంలో అనూష, జగన్నాథం రాణి, సాకే స్పందనలు గోల్డ్ మెడల్స్, దాసరి యశశ్వరి, నాగమునిలు సిల్వర్ మెడల్స్, రమాదేవి బ్రాంజ్ మెడల్స్‌ను సాధించారు. జూనియర్ బాలుర విభాగంలో బాబుబ్రాంజ్ మెడల్, వెంకట మనోజ్, అమన్‌కుమార్, నిషాద్ జగన్నాథం, రాఖీ, బొమ్మలాట శాంతులు గోల్డ్ మెడల్స్ సాధించారు. రాష్ట్రస్థాయిలో పతకాలు సాధించిన క్రీడాకారులు డిఐజి సుమోసి, జిల్లా క్రీడా ప్రాధికార సంస్థ అధికారిణి మంజుళ, డిఎస్పీ శ్రీనివాసులు, సిఐలు క్రాంతి, ధరణి కిషోర్, జిల్లా ఇండియన్ స్టైల్ కుస్తీ అసోషియేషన్ ప్రెసిడెంట్ సాకే గోవిందు తదితరులు అభినందించారు.

### గంజాయికి వ్యతిరేకంగా సైకిల్ యాత్ర పోస్టర్లో ఆవిష్కరణ

### - ఎస్ఎఫ్ఐ, డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో 29 నుంచి యాత్ర ప్రారంభం

అనంతపురం, న్యూటౌన్, జనవరి 28 ప్రభాతవార్త

అనంతపురం జిల్లాలో గంజాయి వ్యతిరేకంగా ఎస్ఎఫ్ఐ, డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో జనవరి 29వ తేదీ నుండి జిల్లా వ్యాప్తంగా సైకిల్ యాత్ర నిర్వహించనున్నారు ఈ సందర్భంగా జిల్లా విద్యాశాఖ అధికారి గంజాయి వ్యతిరేక సంబంధించిన పోస్టర్లను ఆవిష్కరించారు. సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ఓతూరు పరమేష్, జిల్లా అధ్యక్షులు తరిమెల గిరి మాట్లా డుతూ.. ప్రస్తుతం అనంతపురం జిల్లాలో విద్యార్థులను గంజాయి పొట్టి పిడుస్తుందన్నారు. అభం శుభం తెలియని చిన్నారులను గంజాయి ముఠా వారి వ్యాపార సామ్రాజ్య విస్తరణ కోసం లక్ష్యంగా చేసుకుంటున్నారని మండిపడ్డారు. అలాగే నగరంలో పెద్ద ఎత్తున గంజాయి మాఫియా విద్యా సంస్థల లక్ష్యంగా గంజాయి విక్రయాలు సాగిస్తున్నాయన్నారు. చాక్లెట్ల రూపంలోనూ, సిగరెట్ల రూపంలో విద్యార్థులకు అలవాటు చేసి తరువాత వారు సొమ్ము చేసుకుంటున్నారనీ అన్నారు. అయితే గంజాయి రూపుమా పల్సిన అవసరం స్వచ్ఛంద సంస్థల మీద ఉందన్నారు. గంజాయి నిర్మూలిం చాలని లక్ష్యంగా ఎస్ఎఫ్ఐ, డివైఎఫ్ఐ సంఘాలు ఉద్యమిస్తున్నాయని ఈ మహాకార్యానికి ప్రతి ఒక్కరూ భాగస్వామ్యులు కావాలని కోరుతు న్నామన్నారు. ఈ మహా ఉద్దేశంతో ఈనెల 29వ తేదీ నుండి అనంత పురం జిల్లా వ్యాప్తంగా సైకిల్ యాత్రలు జరుగుతాయన్నారు. ఈ సైకిల్ యాత్రలో ప్రముఖులు మేధావులు పాల్గొంటారని అన్నారు. కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు శివ, మహేష్, సాయి, ఓము, వంశి తదితరులు పాల్గొన్నారు.



పోస్టర్లను విడుదల చేస్తున్న దృశ్యం

## ఉపాధి హామీ మస్టర్లు తనిఖీ

గాండ్లపెంట జనవరి 28 ప్రభాతవార్త

మండలంలోని కురుమామిడి కత్తి వారి పల్లి పంచాయతీలలో ఉపాధి హామీ పనులకు సంబంధించి మస్టర్లను ఎంపీడీవో రామకృష్ణ తనిఖీ చేశారు అదేవిధంగా కూలీలతో జరుగుతున్న పనుల గురించి అడిగి తెలుసుకున్నారు కత్తి వారి పల్లి పంచాయతీలో పతివారిపల్లెలో యూనిఫైడ్ ఫ్యామిలీ సర్వే నిర్వహించారు ఈ కార్యక్రమంలో అధికారి సిబ్బంది పాల్గొన్నారు

## సంపాదించిన దానిలో కొంత దైవిక కార్యక్రమాకు వినియోగించాలి

**( మొదటి పేజీ తరువాయి )** దైవకార్యాలకు దూరమవుతున్న పరిస్థితిపై ఆందోళన వ్యక్తం చేశారు. హిందువులు దేవాలయ దర్శనాన్ని తమ దినచర్యగా చేసుకోవాలని కనీసం శుక్ర, శనివారాల్లోనైనా ఆలయాలను దర్శించుకోవాలని తెలిపారు. దేవుడు మనకు ప్రతీది (గాలి, నీరు, చెట్టు, ఆహారం) ఉచితంగా అందిస్తున్నారని అందువల్ల వాటన్నింటికీ రుణం తీసుకోవాలని తెలియజేస్తూ భక్తి అంటే ఆ దేవుడికి మనందరం కృతజ్ఞతలు తెలుపుకోవటం అన్నారు. పిల్లలకు రామాయణం, మహాభారతం, భాగవతం, భగవద్గీత వంటి మహాగ్రంథాల్లోని ధార్మిక, ఆధ్యాత్మిక విలువలను పెంపొందించే బాధ్యత తల్లిదండ్రులపై ఉందన్నారు. ఫిబ్రవరి 2న పామిడిలో జరుగనున్న శ్రీ భోగేశ్వర కళ్యాణోత్సవం అత్యంత వైభవంగా జరగాలని అవధూత మైసూర్ దత్తపీఠాధిపతి శ్రీ గణపతి సచ్చిదానంద స్వామీజీ దివ్య ఆశీర్వాదాలు అందించారు. అంతకుముందు శ్రీ అనఘా ఆత్రేయ దత్త పాదుకా క్షేత్రం అధ్యక్షురాలు సీతమ్మ, కార్యదర్శులు ఎన్.ఎస్.ఎం.శ్రీధర్, ఎం.హెచ్.లక్ష్మీనారాయణరెడ్డి అవధూత మైసూర్ దత్తపీఠాధిపతి శ్రీ గణపతి సచ్చిదానంద స్వామీజీకి పూర్ణకుంభంతో ఘనస్వాగతం పలుకగా శ్రీ దత్తాత్రేయస్వామి, అనఘాదేవి, శ్రీ కార్యసిద్ది ఆంజనేయస్వామి, నవగ్రహ దేవతలకు స్వామీజీ పూజలు హోరతులు నిర్వహించారు.

### ఈ 8 ప్రశ్నలకు బదిలీవ్వు... షో చేయడం నీకే చెల్లు...

**( మొదటి పేజీ తరువాయి )** పర్మిషన్ తీసుకొని నువ్వు మట్టితోలావో చెప్పమ్మా ఉషమ్మ, నీకు ఒక న్యాయమూ గోరంట్ల రైతులకు ఒక న్యాయమా? అంటూ ప్రశ్నల వర్షం కురిపించారు. నువ్వు కళ్యాణ్ దుర్గంలో కరణం చెరువులో 80 ఎకరాలు కబ్జా చేసింది నిజం కాదా! అక్కడ అడ్డగోలు డెవలప్మెంట్ చేసి ప్లాట్లు వేసింది నిజం కాదా? నువ్వు చెప్పే మాటలు వింటే దయ్యాలు వేదాలు వల్లించినట్లుంది. ప్రతి విషయాన్ని టీడీపీ మంత్రివర్యులు సవితమ్మ మీద నెట్టడం సబబేనా నీకు! అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు.నీ దగ్గర ఉన్న టాప్ క్లాస్ ఫార్చునర్ కారు ఎవరిదమ్మా శెట్టూరు జడ్పిటిసి మంజునాథ్ డౌన్ పేమెంట్ కట్టి ఇఎంఐలు కూడా కడుతుంటే చివరికి కారు డబ్బులు అడిగినందుకా అతనిపై దాడి చేయించి అక్రమంగా ఎస్సీ ఎస్టీ కేసు పెట్టి ఘన చరిత్ర నీదికాదా,సాయం చేసిన వారిని బట్టలు ఊడదీయించి మరీ కోటించడం నీ నీచ సంస్కృతి అయితే ప్రజల శ్రేయస్సు కోరే హుందాతనం మాది అంటూ ఆరోపించారు.సొంత కులస్తుడైన కురవ రేవన్న ఇంట్లో భోజనం పెట్టి ఆర్థిక సాయం చేస్తే కనీసం కృతజ్ఞత చూపకపోగా ఆ ఆ డబ్బులు అడిగినందుకా అతనిపై నువ్వు 307 కేసు పెట్టి చిత్రహింసలకు గురి చేయలేదా, నీకు కోటి రూపాయలు ఆర్థిక సాయం చేసిన వార్డ్ కౌన్సిలర్ శ్రీకాంత్ రెడ్డికి ఇచ్చిన బహుమానం ఏంటి? బ్రహ్మ సముద్రం చంద్రశేఖర్ రెడ్డి దగ్గర 35 లక్షల తీసుకొని ఎంపీపీ పదివి కట్టబెట్టలేదా? కురుబ సంఘం పెద్దాయన ధనస్వామి ఇంట్లో నెమలి మాంసం పెట్టి కుట్రపూరితంగా కేసులో ఇరికించింది నువ్వు కదా ఉషశ్రీ చరణ్? అంటూ ప్రశ్నించారు.ఈ కార్యక్రమంలో స్టేట్ డైరెక్టర్ సోమశేఖర్, జిల్లా కార్యదర్శి నరేష్, మేజర్ పంచాయతీ సర్పంచ్ సరోజ నాగే నాయక్, నిమ్మల శ్రీధర్, సింగిల్ విండో అధ్యక్షులు బెల్లాల చెరువు చంద్ర, రవి మోహన్, మార్కెట్ యార్డ్ డైరెక్టర్ రవీంద్ర నాయక్, తెలుగు యువత అధ్యక్షులు అచ్యుత్ నాయుడు, బిజెపి మండల అధ్యక్షులు లక్ష్మీనారాయణ, జనసేన మండల అధ్యక్షులు సంతోష్, బొట్టు శ్రీనివాసులు, జనసేన జిల్లా కార్యదర్శి సురేష్, ఉమర్ ఖాన్, కురుమాల జయరాం, గిరిధర్ గౌడ్, అజంతుల్లా, పసుపులేటి శ్రీనివాసులు, కురుబ మల్లికార్జున, ఉమాశంకర్, నబీ రసూల్, శ్రీశైలం శ్రీనివాసులు, తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు భద్రత మనందరి బాధ్యత

### - మైనర్లకు డ్రైవింగ్ ఇస్తే కఠిన చర్యలు

### - శింగనమల ఎస్ఐ విజయ్‌కుమార్

శింగనమల, జనవరి 28 ప్రభాతవార్త

రోడ్డు భద్రత మనందరి బాధ్యత అని ఎవరైనా గాని మైనర్లకు డ్రైవింగ్ ఇస్తే కఠిన చర్యలు తీసుకుంటామని శింగ నమల ఎస్ఐ విజయ్ కుమార్ ఆటో డ్రైవర్లను హెచ్చరించారు. ఆయన బుధవారం మండల పరిధిలోని ఆటో డ్రైవర్లకు పోలీస్‌స్టే షన్ వద్ద కౌన్సిలింగ్ ఇచ్చారు. ఈ సందర్భంగా ఆ యన మాట్లాడుతూ.. ద్విచక్ర వాహన దారులు కచ్చితంగా హెల్మెట్ వాడా లని, డ్రైవి ంగ్ చేస్తూ మొబైల్ చూడరాదన్నారు. ఆటో డ్రైవర్లు ఓవర్‌లోడింగ్, వేగంగా నడపడం చేయరాదని హెచ్చరించారు. వేగం కన్నా ప్రాణం ముఖ్యమని, రాష్ డ్రైవింగ్ మీ కుటుంబాలకే కాక ఆటోలో ప్రయాణిస్తున్న వారి కుటుంబాలకు తీరని నష్టం చేకూరుతుందని అన్నారు. అవగాహన ఆచరణతో ప్రమాద రహిత శింగనమల సాధ్యమని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆయనతోపాటు ఏఎస్ఐ చితంబరయ్య, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



ఆటో డ్రైవర్లకు కౌన్సిలింగ్ ఇస్తున్న ఎస్ఐ విజయ్‌కుమార్

## కాపునాడు అధ్యక్షులుగా తోట ఓబులేసు

శింగనమల, జనవరి 28 ప్రభాతవార్త

నియోజకవర్గ కాపునాడు అధ్యక్షులుగా జనసేన పార్టీ మండల అ ధ్యక్షులు తోట ఓబులేసు ఎంపికయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కాపు నాడు అధ్యక్షులు, నాయకులు, కార్యవర్గ సభ్యులు జోనల్ అధ్యక్షులు, రాయలసీమ అధ్యక్షులు పూల పాండు రంగయ్య, జిల్లా అధ్యక్షులు రఫా ధనుంజయ్య, మిగతా కార్యవర్గ సభ్యులంతా కలిసి నాపై నమ్మకంతో ఈ బాధ్యత అప్పగించినందుకు అందరికీ ధన్యవాదాలు తెలుపుతూ తనపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకునేలా కృషి చేస్తానని అన్నారు. జనసేన పార్టీ బలోపేతానికి రెట్టింపు ఉత్సా హంతో పని చేస్తానని ఆయన తె లిపారు.

### ఉమ్మడి వనరులు అభివృద్ధి కార్యక్రమంపై ఉపాధిహామీ సిబ్బందికి శిక్షణ - ఎంపిడిఓ భాస్కర్

శింగనమల, జనవరి 28 ప్రభాతవార్త

మండల కేంద్రంలోని ఎంపిడిఓ కార్యాలయంలో బుధవారం ఉమ్మడి వనరులు పునరుద్దరణ, జీవ వైవిధ్య పరిరక్షణ ప్రాజెక్టు అమలులో భాగంగా ఉపాధిహామీ సిబ్బందికి ఒక్కరోజు ఓరియెంటెడ్ శిక్షణ కార్యక్రమం నిర్వహించినట్లు ఎంపిడిఓ భాస్కర్ తెలిపారు. ఈ శిక్షణ కార్యక్రమం ఐటిసి వైడిఓ సాడ్స్ సంస్థ వారు అనుబంధంతో ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామాల్లో 2025-26 సంవత్సరానికి సంబంధించి వర్కింగ్ ప్లానింగ్, డీటైల్ ప్రాజెక్టు రిపోర్టులో పొందుపర్చిన పనులపై సమావేశంలో చర్చించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏపిఓ భాగ్యలక్ష్మి, ఈసి దామోదర్, వైడిఓ ప్రాజెక్టు మేనేజర్ పిఎస్ నాయుడు, కళ్యాణ్, శ్వేత, ప్రాజెక్టు ఇంజినీర్ పి.క్రాంతి, టెక్నికల్ అసిస్టెంట్లు, కమ్యూనిటీ ఆర్గనైజర్ వై.రంగారెడ్డి, విశ్వేశ్వర, దామోదర్ తదితరులు పాల్గొన్నారు.

### మట్లగొంది శ్రీరామయ్య తాతయ్య దేవాలయం వద్ద భాగవత పారాయణం



ప్రత్యేక అలంకరణలో శ్రీరామయ్య తాతయ్య



భాగవత పారాయణం చదువుతున్న దృశ్యం

శింగనమల, జనవరి 28 ప్రభాతవార్త

మండల పరిధిలోని చిన్నమట్లగొంది, పెద్ద మట్ల గొంది గ్రామాల వద్ద వెలిసిన శ్రీరామయ్య దూత ఆలయం వద్ద వెలసిని మాగ శుద్ధ దశమి బుధవారం నుంచి 3వ తేది వరకు ఏడు రోజులపాటు ప్రతి రోజు ఉదయం 5 గంటల నుంచి 6 గంటల వరకు భగవద్గీత పారాయణం మేలుకొల్పు పూజా కార్యక్రమం జరుపుతున్నట్లు రామయ్య తాత భక్తులు తెలిపారు. ప్రతిరోజు భాగవత పారాయణంతోపాటు వచ్చిన భక్తులకు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేసినట్లు, కావున భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

## ఖాళీగా ఉన్న సీట్ల భర్తీకి విద్యార్థులకు ఆహ్వానం

అనంతపురం న్యూటౌన్, జనవరి 28 ప్రభాతవార్త

ఆంధ్రప్రదేశ్ గిరిజన గురుకుల పాఠశాల (బాలుర) గొల్లలదొడ్డి (సేవాగడ్) గుత్తి(మండలం) అనంతపురం (జిల్లా) పాఠశాలలో 2026-27 విద్యా సంవత్సరంకు నూతన ప్రవేశము కొరకు 5వ తరగతికి 80సీట్లు ఖాళీలు ఉన్నవి. కావున అడ్మిషన్ కావాల్సిన బాలురు వెబ్‌సైట్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలన్నారు.

## 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరికి ఓటు హక్కు కల్పిస్తాం - తహశీల్దారు శేషారెడ్డి

శింగనమల, జనవరి 28 ప్రభాతవార్త

మండల వ్యాప్తంగా 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరికీ ఓటు హక్కు కల్పిస్తామని, 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరు తమ సంబంధిత గ్రామ సచివాలయాలకు వెళ్లి బిఎల్‌ఓలను సంప్రదించి ఓటు హక్కును నమో దు చేసుకోవాలన్నారు. బుధవారం మండల కేంద్రంలోని తహశీల్దారు కార్యాలయంలో నియోజకవర్గ స్థాయి ఎన్నికల అఖిల పక్ష పార్టీల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా తహశీల్దారు శేషారెడ్డి మాట్లాడుతూ.. గుర్తింపు పొందిన రాజకీయ పార్టీలు, తమ వార్డులలో బిఎల్‌ఓలను నియమించుకోవాలని వారు సిఫార్సు చేసిన వారికి బిఎల్‌ఓగా అవకాశం కల్పిస్తామని, దీని వల్ల కొత్తగా ఓటు నమోదు చేసుకునే వారికి సులభతరంగా ఉంటుందని ఆయన తెలిపారు. అన్ని పార్టీలు ఈ కార్యక్రమానికి సహకరించాలన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు డి.చిన్నప్ప యాదవ్, టిడిపి సీనియర్ నాయకులు సి.వెంకటేష్, జనసేన పార్టీ మండల కన్వీనర్ తోట ఓబులేసు, సిపిఐ నాయకులు మధు యాదవ్, చేనేత మధు, బిజెపి మండల కన్వీనర్ బొమ్మన ఓబిరెడ్డి, ఆరు మండలాల పరిధిలోని రెవెన్యూ అధికారులు, ఎన్నికల సిబ్బంది పాల్గొన్నారు.



మాట్లాడుతున్న తహశీల్దారు శేషారెడ్డి

### పెనుకొండలో కెనరా బ్యాంక్ నూతన బ్రాంచ్ ప్రారంభోత్సవం

అనంతపురం కల్చరల్, జనవరి 28 ప్రభాతవార్త

కెనరాబ్యాంక్-పెనుకొండ నూతన శాఖ ప్రాంగణాన్ని తిరుపతి సర్కిల్ ఆఫీస్, జనరల్ మేనేజర్ ఐ.పా ండురంగ మిథంతయ, అనంత పురం రీజియన్ హెడ్ ఐ.శ్రీని వాసులు బుధవారం ప్రారంబి ంచారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఖాతా దారులకు ఉమెరుగైన సేవలం దించడంలో కెనరా బ్యాంక్ ఎల్లప్పుడూ ముందుంటుందన్నారు. పరిశ్రమల కు రుణాలను అందించడంలో అగ్రగామిగా ఉన్నామన్నా రు. బ్యాంకు సిబ్బంది, ఖాతా దారులు పాల్గొన్నారు. అన్ని గ్రామాలకు బ్యాంకింగ్ సేవలను అందించడ ంలో భాగంగా పెను కొండ శాఖ ను ప్రారంభించి నట్లు ఆయన తెలిపారు. బ్రాంచ్ మేనేజర్ సి.ఓబులేసు మాట్లాడుతూ.. సేవింగ్స్/కరెంట్ అకౌంట్లు/గోల్డ్ లోన్స్/హోమ్‌లోన్స్/ వెహికల్ లోన్స్/డిజిటల్ బ్యాంకింగ్ సేవ లు/ఇన్సురెన్స్/ఇన్వెస్ట్ మెంట్ ప్లాంట్స్/రైతు రుణాలు/ వ్యాపార రుణాలు/ లాకర్ వసతి సేవలను వినియోగించుకోవాలన్నారు.

**బహిరంగ ప్రకటన**

తేది : 28-01-2026

శ్రీ సత్యసాయి జిల్లా, అమరాపురం మండలం, హేమావతి గ్రామం శ్రీ సిద్ధేశ్వరస్వామి దేవాలయం నందు 15-02-2026 నుండి 22-02-2026 వరకు జరిగే శివరాత్రి బ్రహ్మోత్సవాల సందర్భంగా ఈ క్రింద తెలిపిన పనులకు కొటేషన్స్ కోరడమైనది.

పనుల వివరాలు : 1.అచ్చుపనులు, 2.లైటింగ్ డెకరేషన్, 3.పూలు హారములు, తోమాలలు, పూల అలంకరణ, 4.పాలు పెరుగు, 5. పూజా ద్రవ్యములు, కిరాణా సరుకులు, 6. గ్యాస్ సరఫరా, 7. నీటి ట్యాంకర్లు, 8.వస్త్ర ములు కొనుట, 9. కూరగాయలు, 10. వంట కూలీలు, 11.క్యూలైన్ 12.సప్లయర్, 13. అగ్నిగుండం శుభ్రపరచుట, 14. పరిసరాలు శుభ్రపరచుట, 15. రెండుతేర్లకు విడివిడిగా పూల డెకరేషన్, 16. తేరు మరమ్మత్తులు, 17. పార్కింగ్ పనులు( జె.సి.బి.)

పైన తెలిపిన పనులకు ఆసక్తి గలవారు 4 రోజుల లోపల దేవస్థానం కార్యాలయం నందు కొటేషన్లు సమర్పించవలెను. వివరములకు దేవస్థానము కార్యాలయం నందు సంప్రదించవలెను. ఇట్లు

**బి.నరసింహరాజు**, కార్యనిర్వహణ అధికారి

శ్రీ సిద్ధేశ్వరస్వామి దేవాలయం, హేమావతి, అమరాపురం మండలం

# నియోజకవర్గ అభివృద్ధికి పెట్టుబడులు రాబట్టడంలో ఈ ద్వయం దిట్ట

## - 10వేల ఇళ్ల పట్టాలు ఒకే రోజు పంపిణీ చేయడం చరిత్ర

## - వినూత్న కార్యక్రమాలను నిర్వహించడంలో ఎమ్మెల్యే, రాష్ట్ర టిడిపి ఉపాధ్యక్షులు



పట్టాల పంపిణీ కార్యక్రమంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే, రాష్ట్ర టిడిపి ఉపాధ్యక్షులు



లబ్దిదారులకు అబివాదం చేస్తున్న ఎమ్మెల్యే, రాష్ట్ర టిడిపి ఉపాధ్యక్షులు

అగళి, జనవరి 28 ప్రభాతవార్త

రాష్ట్ర చరిత్రలో ఒకేరోజు 10వేల ఇంటి పట్టాలను ఎక్కడా పంపిణీ చేయలేదని, అది ఒక్క మడకశిర నియోజకవర్గంలో ఒకేరోజు 10వేల మంది నిరుపే దలకు ఇళ్లపట్టాలను పంపిణీ చేసి ఎమ్మెల్యే ఎంఎస్.రాజు, రాష్ట్ర టిడిపి ఉపాధ్యక్షులు గుండుమల తిప్పేస్వామి చరిత్ర సృష్టించారు. మడకశిర జూనియర్ కళాశాలలో ఐదు మండలాలకు సంబంధించి 10వేల మందికి ఇళ్ల పట్టాలను పంపిణీ చేశారు. ఈ పంపిణీ కార్యక్రమానికి వేలాది మంది లబ్ది దారులు హాజరయ్యారు. అదే విధంగా ఎమ్మెల్యే ఎంఎస్. రాజు, రాష్ట్ర టిడిపి ఉపాధ్యక్షులు గుండుమల తిప్పేస్వామి ధ్వయం, నియో జకవర్గ అభివృద్ధి సంక్షేమానికి పరిశ్రమలు, పథకాలు తీసుకురావడంలో వీరిరువురు దిట్టగా రామారారు. రాష్ట్రంలో ఏ నియో జకవర్గంలో లేని విధంగా ఇళ్ల పట్టా లను పంపిణీ చేయడంతోపాటు పక్కా ఇళ్లను కూడా మంజూరు చేయిస్తామని ఎమ్మెల్యే ఈ సందర్భంగా ప్రజలకు హామీ ఇచ్చారు. రెవెన్యూ అధికారులు, ఆర్ఐలు, విఆర్ఓలు, రెవెన్యూ సిబ్బంది ఆరు నెలలు కష్టపడి నియోజ కవర్గంలో 10వేల ఇళ్ల పట్టాలను సిద్ధం చేశారని, అవి ఈ రోజు ఆచరణలో పంపిణీ చేసినట్లు తెలిపారు. అదే విధంగా ఎలాంటి అవకత వకలకు తావు లేకుండా ఈ పట్టాలు పంపిణీ జరిగిందన్నారు. నియోజ కవర్గంలో పండుగ వాతావరణం నెలకొంది. అదే విధంగా 3వేల కోట్లతో డిఫెన్స్ పరిశ్రమను తీసుకొచ్చి, సోలార్‌హబ్, గార్మెంట్ ఫ్యాక్టరీ, అమరా పురం, మడకశిర మండలాలకు కృష్ణ జలాలు తీసుకురావడంలో వీరి కృషి అమోఘం. వేల కోట్ల రూపాయలతో టెలీకాం పరిశ్రమ కూడా తీసుకువ చ్చారు. అదే విధంగా మడకశిర నియోజకవర్గంలో వక్క ఉత్పత్తిలో ప్రథమ స్థానంలో ఉంది. 10 ఎకరాల్లో వక్క బోర్డు ఏర్పాటుకు సిద్దం చేశారు. 18 నెలల్లో నియోజక వర్గంలో తాగునీటి సమస్య లేకుండా ఈ ద్వజం 220 బోర్లు తవ్వించి సమస్యను తీర్చింది. అదే విధంగా రెవెన్యూ మంత్రితో పోరాడి ఆర్డిఓ కార్యాలయాన్ని ఈ ద్వయం తీసుకొ చ్చింది. రెవెన్యూ సమస్యల పరిష్కారం కోసం నియోజకవర్గ ప్రజలు పెనుకొ ండ, పుట్టపర్తికి వెళ్లాల్సిన పనిలేకుండా మడకశిరకు రెవెన్యూ డివిజన్‌ను తీసుకొచ్చిన ఘనత వీరికే దక్కుతుంది. డిఫెన్స్ పరిశ్రమ ద్వారా 1000 మంది, టెలీకాం ఫ్యాక్టరీ ద్వారా 3వేలు, గార్మెంట్ ద్వారా వేలాది ఉద్యో గాలు రాబోతున్నాయని, నియోజకవర్గంలో వలసలు లేకుండా చేయడానికి తమవంతు కృషి చేస్తున్నా రు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పేదరికం లేని సమాజం కోసం పరితపిస్తున్నారని, మడకశిర నియోజకవర్గం రాజధానికి, జిల్లా కేంద్రానికి సుదూరంలో ఉండి వెనుకబడింది. కానీ ఇప్పుడు అభివృద్ధి సంక్షేమంలో దూసుకుపోతోంది. ప్రతినిత్యం సంక్షేమం అభివృద్ధి కోసం ఈ ద్వయం తాపత్రయ పడోతోంది. వినూత్న కార్యక్రమంలో భాగంగా నియోజయ వర్గంలో స్మశాన వాటికల ఏర్పాటు, రిజర్వాయర్లు రాబట్టడం, కోట్లాది రూపాయలతో సిమెంట్ రోడ్లు నిర్మించడం, ఇలాంటివన్నీ ఎమ్మెల్యే ఎంఎస్. రాజు, రాష్ట్ర టిడిపి ఉపాధ్యక్షులు గుండుమల తిప్పేస్వామి ద్వయానికి దక్కుతుందని, మడకశిర నియోజకవర్గ సంక్షేమానికి రాష్ట్రంలో ఆదర్శంగా ఇతర నియోజకవర్గాలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఎంపి పార్థసారధి అన్నారు.

# పీఏబిఆర్ కుడి కాలువ నుంచి నిర్దేశించిన అన్ని చెరువులకు నీరందించండి

## - రైతులు పంటలు నష్టపోకుండా చూడాలన్న ఎమ్మెల్యే పరిటాల సునీత - పీఏబిఆర్ ఎస్.ఈ. ఇతర అధికారులతో సమావేశం - స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణ ఆంధ్ర పరిధిలో 5 ట్రాక్టర్లను ప్రారంభించిన ఎమ్మెల్యే - గ్రామాల్లో కూడా ఇంటింటి చెత్త సేకరణ క్రమం తప్పకుండా జరగాలన్న సునీత - డిఆర్డిఏ ఏపీఓలతో ఎమ్మెల్యే సునీత సమావేశం - మహిళా సంఘాలు చెల్లిస్తున్న రుణాలు, పీఎంఏజేపై లబ్ధిదారుల ఎంపికపై చర్చ



మాట్లాడుతున్న ఎమ్మెల్యే పరిటాల సునీత





స్వచ్ఛఆంధ్ర-స్వర్ణాంధ్ర పరిధిలో 5 ట్రాక్టర్లను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే సునీత

రాప్తాడు, జనవరి 28 ప్రభాతవార్త

పీఏబిఆర్ కుడి కాలువ ద్వారా రాప్తాడు నియోజకవర్గంలోని అన్ని చెరువులకు నీరందించాలని ఎమ్మెల్యే పరిటాల సునీత అధికారులను ఆదేశించారు. అనంతపురంలోని తన క్యాంప్ కార్యాలయంలో ఆమె పీఏబిఆర్ ఎస్ఈ, ఏఈలతో సమావేశం నిర్వహించారు. పీఏబిఆర్ కుడికాలువకు ఇప్పటికే నీరు వదిలినప్పటికీ అనుకున్నంత వేగంగా నీరు రాకపోవడంపై ఆరా తీశారు. అధికారులు చివరి చెరువు నుంచి నీరు అందిస్తున్నట్టు ఎమ్మెల్యే సునీతకు వివరించారు. ప్రస్తుతం నీటి పరిమాణం పెంచాలని.. కింద చెరువులకు ఇస్తూనే రాప్తాడు పరిధిలోని అన్ని చెరువులకు నీరందించాలన్నారు. రైతులు పంటలు వేసుకున్న చోట నష్టపోకుండా చూడాలన్నారు. జలాశయం వద్ద నుంచే వేగం పెంచాల్సిన అవసరం ఉందని అభిప్రాయపడ్డారు. ఈ ఏడాది ఎక్కడా రైతుల నుంచి నీరందలేదన్న ఫిర్యాదు ఉండకూడదన్నారు.

**స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ ట్రాక్టర్లను ప్రారంభించిన ఎమ్మెల్యే :** స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ నుంచి అనంతపురం రూరల్ మండలానికి కేటాయించిన 5 ట్రాక్టర్లను ఆమె అనంతపురం క్యాంప్ కార్యాలయం వద్ద ప్రారంభించారు. స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా ఇంటింటా చెత్త సేకరణ కోసం ఐదు పంచాయతీలకు ట్రాక్టర్లను కేటాయించారు. అక్కంపల్లి, కక్కలపల్లి రూరల్, కురుగుంట, సోమలదొడ్డి, ఉప్పరపల్లి పంచాయతీలకు ట్రాక్టర్లు మరియు ట్రాలీలు మంజూరు కాగా.. వాటిని ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈకార్యక్రమంలో డీపీఓ నాగరాజు నాయుడు, డీఎల్.పి.ఓ నాగశివలీల, ఎంపీడీఓ దివాకర్ ఇతర అధికారులు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు. ప్రజల నుండి ప్లాస్టిక్ మరియు ఇతర రీసైక్లింగ్ సంబంధించిన వస్తువులు తీసుకుని వాటికి షాంపూలు, టీ పొడి, సర్ఫ్ తదితర గృహ అవసరాలకు ఉపయోగరమైన సరుకులు అందజేస్తారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సునీత మాట్లాడుతూ ప్రభుత్వం గ్రామాలు పరిశుభ్రంగా ఉండాలన్న ఉద్దేశ్యంతో వీటిని అందిస్తోందన్నారు. క్రమంగా తప్పకుండా గ్రామాల్లో కూడా ఇంటింటా చెత్త సేకరణ జరగాలన్నారు. గ్రామస్థులు కూడా చెత్తను ట్రాక్టర్లు వచ్చినప్పుడు ఇచ్చి సహకరించాలని.. ఎక్కడపడితే అక్కడ చెత్త వేయవద్దని ఎమ్మెల్యే సునీత సూచించారు.

**మహిళా సంఘాల రుణాల చెల్లింపుల్లో అక్రమాలపై దృష్టి సారించం : ఎమ్మెల్యే సునీత :** ఇటీవల మహిళా సంఘాల సభ్యులు చెల్లిస్తున్న రుణాలను కొందరు బ్యాంకులకు చెల్లించకుండా స్వప్రయోజనాల కోసం వాడు కుంటున్నారని..ఇలాంటి వాటిపై దృష్టి సారించాలని ఎమ్మెల్యే పరిటాల సునీత అధికారులను ఆదేశించారు. అనంతపురంలోని క్యాంపు కార్యాలయంలో డిఆర్డిఏ ఏపీఓలతో సమావేశం నిర్వహించారు. ప్రధానంగా కొందరు కింది స్థాయిలో ఉన్న సిబ్బంది మహిళా సంఘాలు చెల్లిస్తున్న రుణాలను బ్యాంకులకు జమ చేయకుండా అక్రమాలకు పాల్పడుతున్నారు. ఇటీవల వీటిపై ఫిర్యాదులు ఎక్కువగా వస్తున్నాయని ఎమ్మెల్యే సునీత అన్నారు. ఏపీవోలు దీనిపై క్షేత్రస్థాయిలో పర్యవేక్షణ ఉండాలన్నారు. ఎప్పటికప్పుడు సిబ్బంది ఈ విషయంలో దృష్టి సారించేలా చూడాలని ఆదేశించారు. అలాగే ఉన్నతి ఏపీఎస్ఈ ఫైనాన్స్ కార్పొరేషన్ ప్రధాన మంత్రి అనుసుచిత్ జాతి అభ్యుదయ యోజన వార్షిక ప్రణాళిక, లబ్దిదారుల ఎంపిక పై కూడా చర్చించారు. పథకం అమలులో మార్గదర్శకాలు ఖచ్చితంగా పాటించాలన్నారు. రాప్తాడు నియోజకవర్గంలోని అనంతపురం మండలం 5, రాప్తాడు మండలం 6, ఆత్మకూరు మండలం 7 వరకు రుణాలు వచ్చే అవకాశం ఉందన్నారు. వీటి గురించి ఎస్.హెచ్.జి సభ్యులకు అవగాహన కల్పించాలని ఎమ్మెల్యే సునీత సూచించారు.

# రెవిన్యూ సమస్యల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి పెట్టాలి

## వీడియో కాన్ఫరెన్స్ లో ఇంచార్జి జిల్లా కలెక్టర్ సి.విష్ణు చరణ్



వీడియో కాన్ఫరెన్స్ పాల్గొన్న ఇన్చార్జ్ కలెక్టర్

అనంతపురం కలెక్టరేట్ జనవరి 28 ప్రభాతవార్త

రెవెన్యూ సమస్యల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి పెట్టాలని ఇంచార్జి జిల్లా కలెక్టర్ సి.విష్ణు చరణ్ సంబంధిత అధికారులను ఆదేశించారు. బుధవారం అనంతపురం కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్ నుంచి రెవెన్యూ, సివిల్ సప్లయిస్, రీసర్వే, తదితర అంశాలపై ఆర్డీఓలు, తహసీల్దార్లు, రీసర్వే ఎడి, డిఎస్ఓ, సివిల్ సప్లయిస్ డిఎం, తదితరులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఇంచార్జి జిల్లా కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంచార్జి జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రెవెన్యూ అంశాలకు సంబంధించి పెండింగ్ లేకుండా ఎప్పటికప్పుడు పరిష్కారం చేయాలని ఆదేశించారు. మ్యుటేషన్ దరఖాస్తులను నిర్దేశిత గడువులోపు పరిష్కరించాలన్నారు. మండల వారిగా పట్టాదారు పాసుపుస్తకాల ఈకేవైసీని బాగా చేయడం జరిగిందని, ఇందుకు అందరికి అభినందనలు తెలిపారు. రెవెన్యూ శాఖ ఈసర్వీసులకు సంబంధించి బియాండ్ ఎస్ఎల్ఏలో ఉన్న సమగ్ర కుల ధృవపత్రాలను తగిన విచారణ చేసి మంజూరుకు చర్యలు తీసుకోవాలన్నారు. పెండింగ్ డాటెడ్ ల్యాండ్ క్లయిమ్స్ పరిష్కారానికి దృష్టి సారించాలన్నారు. హౌస్ సైట్ దరఖాస్తులకు, పొజిషన్ సర్టిఫికెట్ లకు సంబంధించి గడువు తీరిన, గడువు తీరక ముందు పెండింగ్ ఉన్న వాటిని వెంటనే పరిష్కరించాలన్నారు. ఆర్ఓఆర్ యాక్ట్, అసైన్ ల్యాండ్స్ సంబంధించిన ప్రొహిబిషన్ ఆఫ్ ట్రాన్స్ఫర్, ల్యాండ్ ఎన్క్రోచ్మెంట్ యాక్ట్ కు సంబంధించిన వివరాలను తహసీల్దార్, ఆర్డీఓ లాగిన్ లలో అప్డేట్ చేయించాలన్నారు.

రీసర్వేకు సంబంధించి ఫేజ్. 1లో 31 గ్రామాల్లో రీసర్వే చేపట్టగా, క్లిరికల్ మాడ్యూల్ పెండింగ్ 7 గ్రామాల్లో చేపట్టాల్సి ఉందని, సెక్షన్ 22ఏ ఆన్లైన్ మాడ్యూల్ పెండింగ్ 3 గ్రామాల్లో పెండింగ్ ఉందని, కలెక్టరేట్లో ధృవీకరణ పూర్తయిన గ్రామాల సంఖ్య మరియు సంతకం చేసిన 5 సెట్ల కాపీలు సమర్పించడంలో 11 గ్రామాల్లో పెండింగ్ ఉండగా, త్వరిత గతిన పెండింగ్ ను పూర్తి చేయాలని ఆదేశించారు. ఫేజ్2లో 24 గ్రామాల్లో రీసర్వే చేపట్టగా, తుది ఆర్ఓఆర్, డిఎల్ఆర్ ధ్రువీకరణ 14 గ్రామాల్లో పూర్తి కాగా, మిగిలిన గ్రామాల్లో పూర్తి చేయాలన్నారు. ఫేజ్3లో 24 గ్రామాల్లో రీసర్వే చేపట్టగా, డేటా ఎంట్రీ విఆర్వో, విలేజ్ సర్వేయర్ లాగిన్లలో పెండింగ్ వెంటనే పూర్తి చేయాలని ఆదేశించారు. ఫేజ్4లో 90 గ్రామాల్లో రీసర్వే చేపట్టగా, క్షేత్రస్థాయి సర్వే పూర్తి చేయాలని సూచించారు. సర్వే శాఖ ఐవిఆర్ఎస్ ఫీడ్ బ్యాక్ లో ఎఫ్లైన్ దరఖాస్తులకు సంబంధించి పనితీరు మరింత మెరుగు పరచాలని, ఇందులో అలసత్వం ఉండరాద న్నారు. సివిల్ సప్లయిస్ కు సంబంధించి రైస్ కార్డుల సర్వీసెస్ అన్నీ కూడా తహసిల్దార్లు వెంటనే పూర్తి చేయాలని, 65 ఏళ్ల పైబడిన వారికి ఇంటి వద్దే రేషన్ పంపిణీ ఈ నెలాఖరులోపు పూర్తి చేయాలన్నారు. ఎఫ్.పి షాపు డీలర్లకు పంపించే సరుకులు నెలాఖరులోపు సరఫరా చేయాలని, లేకపోతే పంపిణీకి సమస్య వస్తుందని, త్వరితగతిన సరఫరా పూర్తి చేయాలని, ఎల్పిజిలకు సంబంధించి ఐవిఆర్ఎస్ ఫీడ్బ్యాక్ ను మరింత మెరుగు పడేలా తహసిల్దార్లు వారి పరిధిలో గ్యాస్ ఏజెన్సీలను తనిఖీలు చేపట్టాలని ఆదేశించారు. ఈ వీడియో కాన్ఫ రెన్స్ లో డిఆర్ఓ ఏ.మలోల, సర్వే ఎడి రూప్ల నాయక్, సివిల్ సప్లయిస్ డిఎం రమేష్ రెడ్డి, డిఎస్ఓ వెంకటేశ్వర్లు, కలెక్టరేట్ కోఆర్డినేషన్ సూపరింటెండెంట్ యుగేశ్వరిదేవి, ఈ సెక్షన్ సూపరింటెండెంట్ రియా జుద్దీన్, పిజిఆర్ఎస్ డిటి జయశ్రీ, ఈడిస్టిక్ మేనేజర్ రమణారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# రెండోసారి గ్రేట్ ప్లేస్ టు వర్క్ సర్టిఫికేషన్ సాధించి, ఉద్యోగులకే తొలి ప్రాధాన్యత

## కియా ఇండియా - భారత్ లో వరుసగా ఈ గుర్తింపును పొందిన ఏకైక కార్ల తయారీ సంస్థగా కియా ఇండియా నిలిచింది - కియా ఇండియా కార్ల తయారీ పరిశ్రమ ప్రతినిధులు



గ్రేట్ ప్లేస్ టు వర్క్ సర్టిఫికేషన్ చూపుతున్న క్రియా ప్రతినిధులు

పెనుకొండ జనవరి 28 (ప్రభాతవార్త)

దేశంలోని ప్రముఖ మాస్‌ప్రీమియం కార్ల తయారీ సంస్థలలో ఒకటైన కియా ఇండియా,వరుసగా రెండో సంవత్సరం గ్రేట్ ప్లేస్ టు వర్క్ సర్టిఫికేషన్ను పొందిందని క్రియా ప్రతినిధులు బుధవారం ఓ ప్రకటన ద్వారా తెలిపారు.విశ్వాసం, సమగ్రత,ఉద్యోగి కేంద్రితమైన పని వాతావరణాన్ని నిర్మించడంలో సంస్థ చూపుతున్న నిరంతర నిబద్ధతకు ఇది మరో ముఖ్యమైన గుర్తింపుగా నిలుస్తోంది. వరుసగా రెండేళ్లపాటు ఈసర్టిఫికేషన్ ను అందుకున్న దేశంలోని ఏకైక కార్ల తయారీ సంస్థగా కియా ఇండియా ప్రత్యేక గుర్తింపు పొందింది అని తెలిపారు.ఈ సర్టిఫికేషన్ పూర్తిగా గోప్యమైన ఉద్యోగుల అభిప్రాయాల ఆధారంగా మంజూరు చేయబడిందని,ఇది సంస్థ అంతటా ఉన్న విశ్వాస స్థాయి,గర్వభావం,ఉద్యోగుల నిమగ్నతను స్పష్టంగా ప్రతిబింబిస్తుంది.తాజా అంచనా ప్రక్రియలో 93శాతం ఉద్యోగుల పాల్గొనడం నమోదు కావడం ద్వారా, పారదర్శకత సహకారంతో కూడిన బలమైన సంస్థాగత సంస్కృతి స్పష్టమైంది. ప్రజలకు ఆలోచించడానికి, తమ అభిప్రాయాలను వ్యక్తపరచడానికి బాధ్యతతో వ్యవహరించడానికి విశ్వాసం కల్పించినప్పుడే సంస్థలు పురోగమిస్తాయి,అని కియా ఇండియా మేనేజింగ్ డైరెక్టర్ సీఈఓ గ్వాంగ్లులీ అన్నారు.ఈ గుర్తింపు మా బృందాలు ప్రతిరోజూ తీసు కునే నిర్ణయాలు, చూపించే సమిష్టి బాధ్యతాభావం, పరస్పర సహకారం,ఉన్నత ప్రమాణాల పట్ల నిబద్ధతను ప్రతిబింబిస్తుంది అని తెలిపారు. కియా ఇండియాలో మా ఉద్యోగులు ఆత్మవిశ్వాసంతో ఎదగడానికి, అర్థవంతంగా సహకరించడానికి, సమిష్టిగా విజయం సాధించడానికి అనుకూలమైన పని వాతావరణాన్ని సృష్టించడంపై మేము నిరంతరం దృష్టి సారించామన్నారు. ఉద్యోగుల నిమగ్నతను పెంపొందిం చడానికి మరియు దీర్ఘకాలిక నైపుణ్యాభివృద్ధికి మద్దతుగా సంస్థ నిర్మిత అభివృద్ధి కార్యక్రమాలు, సమగ్ర ఉద్యోగి సంక్షేమ పథకాలు, మరియు ఓపెన్ కమ్యూనికేషన్ వేదికలను అమలు చేస్తోంది. గ్రేట్ ప్లేస్ ఆఫ్ వర్క్ అనేది పని ప్రదేశ సంస్కృతి,ఉద్యోగి అనుభవం, స్థిరమైన వ్యాపార పనితీరును ముందుకు నడిపించే నాయకత్వ ఆచరణలపై గ్లోబల్ అథారిటీగా గుర్తింపు పొందిన సంస్థగా పేరు వచ్చింది.ఈ సందర్భంగా స్పందించిన గ్రేట్ ప్లేస్ టు వర్క్ ఇండియా సీఈఓ బల్బీర్ సింగ్ మాట్లాడుతూ, మేము విశ్వసించేది బలమైన పని ప్రదేశ సంస్కృతులు విశ్వాసం, లక్ష్యం స్పష్టత,పై నిర్మితమవుతాయనే అంశం. వరుసగా రెండో సంవత్సరానికి ఈ సర్టిఫికేషన్ ను సాధించడం ద్వారా, కియా ఇండియా ఉద్యోగి అనుభవం పట్ల తన స్థిరమైన నిబద్ధతను మరియు వ్యక్తులు తమ సామర్థ్యాన్ని ప్రదర్శిస్తూ ఎదగగల పని వాతావరణాన్ని విజయవంతంగా నిర్మించిన విధానాన్ని స్పష్టంగా నిరూపించింది అని తెలిపారు. పరిశోధన ప్రకారం, సర్టిఫికేషన్ పొందిన సంస్థలలో పనిచేసే ఉద్యోగులు పనికి రావాలని 93 శాతం ఎక్కువగా ఆసక్తి చూపిస్తారు.అదేవిధంగా, వేతనాల్లో న్యాయం, అభివృద్ధి,పదోన్నతి అవకాశాలకు సమానమైన ప్రాప్యత ఉందని భావించే అవకాశం రెండింతలు ఉంటుంది.ఉద్యోగార్థులు కూడా సర్టిఫికేషన్ పొందిన సంస్థల్లో ఉన్నత స్థాయి నాయకత్వాన్ని గుర్తించే అవకాశం 4.5 రెట్లు ఎక్కువగా ఉంటుంది అని తెలిపా రు.కియా ఇండియా గురించిఏప్రిల్ 2017లో కియా ఇండియా భారతదేశంలోని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వంతో అనంతపురం జిల్లాలో కొత్త తయారీ యూనిట్ ఏర్పాటు చేయడానికి అవగాహన ఒప్పందం ఎం ఓ యు కుదుర్చు కుంది. ఆగస్టు 2019లో భారీ స్థాయి ఉత్పత్తిని ప్రారంభించిన కియా ఇండియా, సంవత్సరానికి 3లక్షల యూనిట్ల స్థాపిత ఉత్పత్తి సామర్థ్యాన్ని కలిగి ఉంది, ఏప్రిల్ 2021లో మూమెంట్ దట్ ఇన్స్పైర్స్ అనే కొత్త బ్రాండ్ గుర్తిం పుకు అనుగుణంగా కియా ఇండియా తన వ్యూహాత్మక దిశను పునర్ని ర్మించు కుంది. వినూత్న ఉత్పత్తులు మరియు సేవల ద్వారా వినియోగ దారులకు అర్థవంతమైన అనుభవాలను అందించడమే ఈ బ్రాండ్ దృష్టి ఇప్పటివరకు కీయా ఇండియా భారత మార్కెట్లో తొమ్మిది వాహనాలను విడుదల చేసిందిసెల్టోస్, సిరోస్, సోనెట్, కారెన్స్, కార్నివల్,ఈ వి6, ఈవి9, కారెన్స్ క్లావిస్, ఆల్‌న్యూ కారెన్స్ క్లావిస్ ఈ వి అనంతపురం ప్లాం ట్ నుంచి ఇప్పటివరకు సుమారు15 లక్షల వాహనాలను పంపిణీ చేయగా,అందులో 12 లక్షలకుపైగా దేశీయ విక్రయాలు మరియు3.67 లక్షలకుపైగా ఎగుమ తులు ఉన్నాయి అని తెలిపారు.భారత రహదారులపై4.95 లక్షలకుపైగా కనెక్టెడ్ కార్లతో, కియా దేశంలోని ప్రముఖ కనెక్టెడ్ కార్ బ్రాండ్లలో ఒకటిగా నిలిచింది. ప్రస్తుతం దేశవ్యాప్తంగా370 నగరాల్లో 819 టచ్పాయింట్ల నెట్వర్క్ కియా ఇండియా కార్యకలాపాలు కొనసాగిస్తోంది. గ్రేట్ ప్లేస్ టు వర్క్ 30 సంవత్సరాలకు పైగా సేకరించిన డేటాతో మద్దతు పొందిన గ్రేట్ ప్లేస్ టు వర్క్ అనేది పని ప్రదేశ సంస్కృతిపై గ్లోబల్ అథారిటీ. తన ప్రత్యేక ఫర్ ఆల్ మోడల్ "ట్రస్ట్ ఇండెక్స్ సర్వే ద్వారా సంస్థలు నిరంతరం సానుకూలమైన ఉద్యోగి అనుభవాలను సృష్టించుకునేలా ఇది మార్గనిర్దేశం చేస్తుంది. ప్రతి సంస్థ అందరికీ గొప్ప పని ప్రదేశంగా మారాలనే లక్ష్యంతో బెస్ట్ వర్క్ ప్లేస్ 150కి పైగా దేశాల్లో ప్రతిభను ఆకర్షించడానికి, సంస్కృతిని ప్రమాణీకరించడానికి, మరియు వ్యాపార వృద్ధిని సాధించడానికి సంస్థలకు తోడ్పడుతున్నాయి.

# దళితులంటే జగన్ దృష్టిలో అసమర్థులు, చేతకానివారు

## దళితులు ఉన్నతమైన పదవుల్లో ఉంటే జగన్ రెడ్డి, వైసీపీ నేతలు జీర్ణించుకోలేరు. - తాజాగా మడకశిర హైడ్రామాతో దళితులపై జగన్, వైసీపీ విద్వేష భావజాలం బహిర్గతం - మడకశిర ఎస్సీ నియోజకవర్గం కాబట్టే...వైసీపీ పాలనలో పూర్తిగా నిర్లక్ష్యం చేశారు - జగన్ రెడ్డి నిర్లక్ష్యం వల్లే మడకశిరలో ప్రజలు తాగునీటి కష్టాలు అనుభవిస్తున్నారు - నేను ఎమ్మెల్యే అయిన 18నెలల నుండి తాగునీటి కష్టాల సమస్య పరిష్కారానికి చర్యలు - దళితుల సమస్యలు పరిష్కరిస్తుంటే జగన్ రెడ్డి, వైసీపీ ఓర్వలేక విష ప్రచారం - రాష్ట్ర ప్రయోజనాలు, టీటీడీ పవిత్రతపై చిత్తశుద్ధిలేని దుర్మార్గుడు జగన్ రెడ్డి



మాట్లాడుతున్న ఎమ్మెల్యే రాజు.

మడకశిర టౌన్ జనవరి 28 ప్రభాతవార్త.

జగన్మోహన్ రెడ్డికి దళితులంటే కడుపు మంట అని...దళితులంటే జగన్ దృష్టిలో చేతకానివారు, అసమర్థులు అనే విషయాన్ని తాజాగా మడకశిరలో వైసీపీ నేతలు, సాక్షి మీడియా బహిర్గతం చేసింది. దళితులంటే అణువణువునా విద్వేషభావజాలం నింపుకున్న జగన్ రెడ్డి నాకు 3 పదవులు రావడంతో తనలోని అక్కసును సాక్షి మీడియా, వైసీపీ నేతలతో వెళ్లగక్కించాడని మడకశిర శాసనసభ్యులు, టీటీడీ పాలకమండలి సభ్యులు సత్యసాయిజిల్లా తెలుగుదేశంపార్టీ అధ్యక్షులు ఎం.ఎస్.రాజు నిప్పులు చెరిగారు. మడకశిరలో లేని సమస్యను ఉన్నట్లుగా దళితుడినైన నన్ను ప్రజలకు దూరం చేయాలనే కుట్రతో...కేవలం 2నిమిషాల వీడియో కోసం జగన్ రెడ్డి డైరెక్షన్ లో బ్లూ మీడియా, వైసీపీ నేతలు చేసిన దుర్మార్గపు చర్యలను తీవ్రంగా ఖండిస్తున్నాని ఎం.ఎస్.రాజు అన్నారు. మడకశిరలోని క్యాంపు కార్యాలయంలో బుధవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఎం.ఎస్.రాజు మాట్లాడుతూ :దళితుడికి 3 పదవులు ఉండకూడదా జగన్ రెడ్డి? గౌరవ ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబునాయుడు దళితుడనైన నన్ను ఎమ్మెల్యేను చేశారు. టీటీడీ బోర్డు సభ్యుడిగా నిలబెట్టారు. శ్రీసత్యసాయిజిల్లా తెలుగుదేశంపార్టీ అధ్యక్షులుగా నియమించారు. దళితుడినైన నన్ను నమ్మి నామీద ఉన్న నమ్మకంతో నా భుజస్కంధాలపై పార్టీని, వెంకటేశ్వరస్వామి సేవను, మడకశిర నియోజకవర్గాన్ని పెట్టారు. దళితులంటే అసహ్యభావజాలం ఉన్న నువ్వు దళితులంటే చేతకానివారు, అసమర్థులు అనే చిన్నచూపు ఉన్న నువ్వు నేడు నాకు 3 పదవులు ఇచ్చారని నీ ఛానల్ లో విషం కక్కి నీ నిజ స్వరూపాన్ని మరోసారి బయటపెట్టావు. దళితుల పట్ల నీకున్న విద్వేష భావజాలాన్ని మరోసారి బయటపెట్టి నీ అసలైన స్వభావాన్ని నిరూపించావు. నీ ఐదేళ్ల పాలనలో వందలాదిమంది దళితుల ప్రాణాలు నీ పార్టీ రాక్షసుల చేతిలో బలి అయితే ఒక్క ఘటన మీద కూడా నువ్వు నోరె మెదపలేదు అంటే అప్పుడే దళితులంటే నీకు ఎంత చిన్నచూపో రాష్ట్రానికి, ముఖ్యంగా దళితులకు అర్థమైంది. నిన్ను దళితులు క్షమించరు నువ్వు పెద్ద దళిత ద్రోహివి జగన్ అని అన్నారు.18నెలల్లో నేను వేసిన 216బోర్లు నీ కళ్లకు కనబడలేదా జగన్?ఖిమడకశిరకు నేను ఎమ్మెల్యే అయిన 18నెలల కాలంలో దాదాపు 40 - 50 ఏళ్లుగా ఉన్న సుదీర్ఘ నీటి సమస్యను దశల వారీగా పరిష్కరించేందుకు 216 బోర్లు నేను ఇప్పటి వరకు ఏర్పాటు చేశాను. వీటిలో ఏ ఒక్కటీ నీకు కనిపించలేదా జగన్ రెడ్డి? నీకు, నీ సాక్షి నీలి మీడియాకి అభివృద్ధి కనిపించదా? నీ ఐదేళ్ల పాలనలో మడకశిరకు నువ్వు ఏం చేశావో చెప్పే దమ్ము నీకుందా జగన్ రెడ్డి? అసలు మడకశిర ఎక్కడుందో, దాని నైసర్గిక స్వరూపం ఎలా ఉంటుందో నీకు కొంచెం అయినా అవగాహన ఉందా జగన్? బెంగళూరు, తాడేపల్లి ప్యాలెస్ లలో దాక్కునే నీలాంటి పిల్లికి ఇవన్నీ ఎలా తెలుస్తాయి? విలాసవంతమైన ప్యాలెస్ లలో కూర్చుని దళిత ఎమ్మెల్యేలపై విషం చిమ్మడమే నీ నైజం అని నిరూపించావ్. ఈ 18నెలల పాలనలో నేను మడకశిరకు ఏం చేశానో చెప్పడానికి నేను బహిరంగ చర్చకు సిద్ధం. నీ ఐదేళ్ల పాలనలో నువ్వు మా మడకశిరకు ఏం చేశావో చెప్పే దమ్ము నీకు, నీ పార్టీ నాయకులకు, బ్లూ మీడియా ఉందా? దమ్ముంటే బహిరంగ చర్చకు రాగలరా? నేను ఏం చేశానో ప్రతి పనికి సంబంధించిన సాక్ష్యాలు నా దగ్గర ఉన్నాయి.నేను 18నెలల్లో రూ.26కోట్లు తెస్తే...వైసీపీ ఐదేళ్ల పాలనలో మీరు ఖర్చు చేసింది రూ.3కోట్లు కాదా జగన్.మా కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 18నెలల కాలంలో నేను రూ.26కోట్లు శాంక్షన్ తెచ్చాను. వాటిలో రూ.11కోట్లు గ్రౌండ్ అయ్యాయి....వాటితో ఇప్పటి వరకు పైపులైనులు, పంపుసెట్లు, వాటర్ ట్యాంకులు నిర్మిస్తున్నాను. ఇప్పటి వరకు 42 వాటర్ ట్యాంకుల పనులు పురోగతిలో ఉన్నాయి. మడకశిర ప్రజల దీర్ఘకాల సమస్యగా ఉన్న తాగునీటిని పరిష్కరించడం కోసం నేను ముఖ్యమంత్రి చంద్రబాబు ని ఒప్పించి 2 రిజర్వాయర్లకు అనుమతులు తెచ్చాను. 1 రిజర్వాయర్ డీపీఆర్ దశలో ఉంటే...మరో రిజర్వాయర్ ఫైనాన్స్ డిపార్ట్మెంట్‌లో ప్రాసెస్ లో ఉంది. ఈ రెండు రిజర్వాయర్లు తెచ్చి మడకశిర ప్రజల సమ స్యను శాశ్వతంగా పరిష్కరించడానికి ప్రయత్నిస్తుంటే నాపై బురదజల్లడానికి నీకు సిగ్గు, శరం ఏమైనా ఉన్నాయా జగన్ రెడ్డి? మడక శిర నీటి సమస్యను పరిష్కరించడం కోసం చంద్రబాబుగారిని ఒప్పించి హంద్రీనీవా ద్వారా అమరాపురం చెరువు వరకు కృష్ణా జలాలు తెస్తున్నాను. గుడిబండ చెరువు ఇప్పటికే 70శాతం నిండింది. ఫిబ్రవరి 1 నుండి అమరాపురం చెరువు కూడా నింపే కార్యక్రమం నిర్వహిస్తాం. వేసవిలో తాగునీటి కష్టాలు లేకుండా చేయడానికి అహర్నిశలు శ్రమిస్తున్నా. నీ ఐదేళ్ల పాలనలో కనీసం హంద్రీనీవాలో తట్టెడు మట్టి తీశావా? చెరువులకు నీరు ఇచ్చావా? ఒక్క బోరు అయినా వేశావా? మడకశిరకు రూ.10కోట్లు శాంక్షన్ ఇచ్చి కేవలం రూ.3కోట్లు ఖర్చుపెట్టి...మిగిలినవి నీ పార్టీ నేతలకు దోచిపెట్టిన నీకు నన్ను విమర్శించే స్థాయి లేదు అనే విషయాన్ని గుర్తుపెట్టుకోవాలనిన హెచ్చరిస్తున్నాను.చంద్రబాబు దళితుల గౌరవాన్ని పెంచితే దళితులను అవమానిస్తున్న నిన్న దళితులు క్షమించరు జగన్‌నా చిన్న వయస్సులో పాఠశాల భవనం కూలిపోయి...మాకు స్కూలును మా గ్రామంలోని దేవాలయంలో నిర్వహిస్తే...దళితులం అనే కారణంతో మమ్మల్ని గుడిబయటే కూర్చోబెట్టిన ఘటనను ముఖ్యమంత్రి చంద్రబాబు తెలుసుకున్నారు. అవమానాలకు గురైన నన్ను చంద్రబాబు ఏకంగా ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన శ్రీ వెంకటేశ్వరస్వామివారి దేవస్థానం పాలకమండలి సభ్యుడిని చేసి, శ్రీవారి సేవచేసుకునే అవకాశాన్ని కల్పించి నా గౌరవాన్ని పెంచారు. దళితుల పట్ల ఆయనకు ఉన్న చిత్తశుద్ధిని నిరూపించుకున్నారు. కానీ నువ్వు మాత్రం.. ..దళితులపై కక్షకట్టి, కుట్రలు, కుతంత్రాలు చేసి దళితులను ఎక్కడికక్కడ అణగదొక్కాలని చూస్తున్నావ్ అని నీ వక్రబుద్ధితో నిరూపించావ్. నీ ఐదేళ్ల పాలనలో నువ్వు పెట్టిన టీటీడీ బోర్డు మెంబర్లు లెటర్లతో వ్యాపారం చేశారు. నీ మంత్రులు శ్రీవారిని ఒక వ్యాపార వస్తువుగా మార్చి టీటీడీ పవిత్రతను దెబ్బతీశారన్నారు.

# సమగ్రభూసర్వేపైన,పవిత్రమైన తిరుమల లడ్డూపైనా దుష్ప్రచారం చేశారు

## సుప్రీం కోర్టు ఆదేశాల మేరకు విచారణ చేసిన సీబీఐ తిరుపతి లడ్డూపై క్లీన్‌చిట్ - దీనిపై పచ్చమీడియా ఎందుకు నోరు మెదపడం లేదు - రాప్తాడు మాజీ ఎమ్మెల్యే, రాప్తాడు నియోజకవర్గం సమన్వయకర్త తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి ధ్వజం



మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి.

అనంతపురం రూరల్, జనవరి 28 ప్రభాతవార్త

రాష్ట్ర ప్రజలను ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మాయ చేస్తున్నారని రాప్తాడు మాజీఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి మండిపడ్డారు. బుధవారం వైఎస్సార్‌సిపి కార్యాలయంలో ఏర్పాటు చేసినవిలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి హయాంలో అమరావతి పూర్తి చేసి ఉంటే ప్రభుత్వానికి 5 లక్షల కోట్లు ఆదాయం వచ్చిఒడేది అని చంద్రబాబు అంటున్నాడని మరి ఆయన తొలిసారి సీఎం అయినప్పుడు రాజధాని నిర్మాణానికి భూముల సేకరణకు రూ. 20 వేల కోట్లు, రోడ్ల నిర్మాణానికి 50 వేల కోట్లు కలిపి మొత్తం రూ. 70 వేల కోట్లు ప్రభుత్వం పెట్టుబడి పెట్టింటే ఈరోజు 14 లక్షల కోట్లు ఆదాయం వచ్చేదని ఎందుకంటే చంద్రబాబు అమరావతిలో ఎకరాకు 2800 గజాలు వస్తాయని, ఒక్కో గజం లక్ష రూపాయలు పోతుందని చెబుతున్నాడు. ఈ లెక్కన ఎకరానికి రూ.28 కోట్లు ఆదాయం వస్తుంది. మొత్తం 50 వేల ఎకరాలకు 14 లక్షల కోట్లు ఆదాయం వచ్చిండేది కాదా? ల్యాండ్ పూలింగ్‌తో ప్రభుత్వానికి ఆదాయం రాకుండా 28 గ్రామాల్లో భూస్వాములు, భూములు కొనుగోలు చేసిన చంద్రబాబు, ఆయన బంధువులకు మాత్రమే ఆదాయం వచ్చేలా చూసుకున్నాడు. అమరావతి ల్యాండ్ పూలింగ్ వల్ల రాష్ట్ర వ్యాప్తంగా 13 జిల్లాలకు రూ. 14 లక్షల కోట్లు నష్టం వాటిల్లింది. జగన్‌మోహన్‌రెడ్డి చెప్పినట్లు భూములు కొనుగోలు చేసింటే రూ. 14 లక్షల కోట్లు ఆదాయం వచ్చేది. అమరావతి నుంచి వచ్చే ప్రతిరూపాయిఆదాయం రాష్ట్ర ప్రజలకు చెందాలనేది వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆలోచన. ప్రభుత్వ భూముల్లో లేదా ప్రభుత్వ భూములను భూసేకరణ చేసి రాజధాని నిర్మించాలని ఆయన చెప్పాడు. రాజధానికి ఏరోజూ వ్యతిరేకం కాదని స్పష్టం కూడా చేశారు. ఆ ప్రాంతంలో రాజధాని పెట్టేందుకు తాము వ్యతిరేకం కాదని కూడా చెప్పారు. ల్యాండ్ పూలింగ్ యాక్ట్ తీసుకురావడం వెనుక లక్షల కోట్ల దోపిడీ కుట్ర ఉందని, చంద్రబాబు తలపెట్టిన దోపిడీకి తాము వ్యతిరేకం అని జగన్ చెప్పారు. డబ్బులు పెట్టి భూములు కొనుగోలు చేసి ఉంటే ప్రభుత్వానికి ఆదాయం వస్తుందని, వ్యక్తిగతంగా ఆదాయం రాదుకాబట్టే ల్యాండ్ పూలింగ్ చేశారు. అదే జగన్‌మోహన్‌రెడ్డి 20 వేల కోట్లు ఖర్చు చేసి 30 లక్షల మంది నిరుపేదలకు ఇళ్ల పట్టాలిచ్చారు. అదీ పేదల పట్ల వైఎస్ జగన్‌కు ఉన్నచిత్త శుద్ధి. జగన్‌మోహన్‌రెడ్డినిగద్దెదించడానికితెలుగుదేశం పార్టీకి ప్రధాన అస్త్రంగా పనిచేసింది ల్యాండ్‌టైటిలింగ్ యాక్ట్. ఈ యాక్ట్‌లో వైఎస్ జగన్ కొత్తగా తీసుకొచ్చిందేమీ లేదు. 2019-24 మధ్య కేంద్ర ప్రభుత్వం 29 జిల్లాల్లో నూ అమలు చేస్తూ వచ్చింది. ఈ యాక్ట్ అమలైతే రైతుల భూములకు పూర్తిగా భరోసా ఉంటుంది. ఇందులో భాగంగా సమగ్ర భూసర్వే జరిగిందని దీన్నిబా గాఅమలుచేసినందుకు రాష్ట్రానికి దాదాపు రూ. 400 కోట్లు మంజూరైంది. కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత దీన్నికొనసాగిం చింది. అప్పల్లో ప్రకటించిన రూ.400 కోట్లుఇన్సిం టెవ్ఇప్పుడు ఇచ్చింది. పవిత్రమైన తిరుమల లడ్డూపై దు ష్ప్రచారం చేశారు. చంద్ర బాబుప్రభుత్వ ంఅధికారంలోకి వచ్చిన తర్వాత సూపర్-6 పథకాలు అమలు చేయలేదని, మేనిఫెస్టో మాఫీ చేశారని,కంరెంటబిల్లులుఇబ్బడిముబ్బడిగా పెంచేశా రని విమర్శలు వచ్చిప్రజా వ్యతిరే కత వస్తున్న సమయంలో డైవర్షన్ పాలిటిక్స్ చేశారు. ఇందులో భాగంగానే తిరుపతి లడ్డూలో కల్తీ జరిగిందనే అరోపణలు తెరపైకి తెచ్చారు. చంద్రబాబు నేరుగా వైఎస్ జగన్ ఉద్దేశించి ఆరోపణలు చేశారు. సుప్రీం కోర్టు ఆదేశాల మేరకు విచారణ చేసిన సీబీఐ తిరుపతి లడ్డూపై క్లీన్‌చిట్ ఇచ్చింది. బీజేపీ, ఆర్ఎస్ఎస్, విశ్వ హిందూ పరిషత్ వారు స్పందించాలి. చంద్రబాబు హిందు జాతికి బహిరంగ క్షమాపణ చెప్పాలి. రాయలసీమ కోసం లక్ష కోట్లతో గోదావరి - పనకచర్ల ప్రాజెక్ట్ నిర్మిస్తామని చెప్పారు. శ్రీశైలం డ్యాంలో నిలువ ఉన్న నీటిని తెలం గాణ రాష్ట్రాన్ని వాడుకో నిస్తామని చంద్రబాబు, మంత్రి నిమ్మలరా మానా యుడుప్రకటించారు. గోదావరినుంచి నాగార్జు నసాగర్ రైట్ కెనాల్ ద్వారా సోమశిల ప్రాజెక్ట్‌కు నీళ్లిచ్చేందుకు డీపీఆర్ సిద్ధం చేసి 2019లో చంద్రబాబు పనులు ప్రారంభించారు. గుండ్రేవుల ప్రాజెక్ట్‌కు కూడా అప్పుడే డీపీఆర్ చేసి నా పనులు ప్రారం భించలేదు. ఎందుకంటే గుండ్రేవుల ప్రాజెక్ట్ ద్వారాల బ్ధిపొం దేదిరాయలసీమ వాసులు కాబట్టి. మేం అధికారంలోకి వచ్చిన తర్వాత రాయలసీమలో అప్పటికే నిర్మాణంలో ఉన్న ఎస్ఆర్‌బీసీ, కేసీ కెనాల్, తెలుగుగంగ, హంద్రి నీవా, గాలేరు-నగరి, తుంగభద్ర హైలెవల్, లోలెవల్ కెనాల్ ప్రాజెక్ట్‌తో పాటు ప్రతిపాదనల్లో ఉన్న మరిన్ని ప్రాజెక్ట్‌లను టేకప్ చేశామన్నారు. 40 వేల కోట్లు ఖర్చు చేసే పనులకు శ్రీకారం చుట్టా మన్నారు. ఈ ప్రాజెక్ట్‌లన్నింటికీ నీటిని తీసుకురావాలంటే తెలం గాణకు చెందిన పాలమూరు రంగారె డ్డి, దిండి ప్రాజెక్ట్‌లకు శ్రీశైలం డ్యాంలో 800 అడుగుల వరకు నీరు రానీయ కుండా తోడేసే పరిస్థితి ఉండేది. ఈ పరిస్థితు ల్లో రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్ట్ ఏర్పాటు చేశాం. వైఎస్ రాజశేఖరరెడ్డి తీసుకొచ్చిన వెలిగొండ ప్రాజెక్ట్‌ను కూడా వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చిత్తశుద్ధితో పూర్తి చేసి జాతికి అంకితం చేశారు. చంద్రబాబు మాత్రం తెలంగాణ, కర్నా టక రాష్ట్రాలకు చేలు చేసేలా చర్యలు తీసుకుంటూ రాయలసీమ ప్రాంతానికి తీరని అన్యాయం చేశాడు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి చంద్రకుమార్, శ్రీ సత్యసాయి జిల్లా కార్యదర్శి నీరుగం టినారా యణరెడ్డి, మండల కన్వీనర్లు పవన్ కుమార్, వెంకటేష్, వైఎస్ఆర్సి పి నాయకులు సుధీర్ రెడ్డి, లింగారెడ్డి, భాను కోట శివ, ప్రసాద్ రెడ్డి, ఈశ్వరయ్య, తదితరులు పాల్గొన్నారు.

# మట్టిపై రైతులకే రూల్స్ - తమ్ముళ్ళకు నో రూల్స్

( మొదటి పేజీ తరువాయి ) మైనింగ్ అధికారులు పట్టించుకోవడం లేదని ఆరోపించారు, ఏ ప్రభుత్వం లో చేయని విధంగా కూటమి ప్రభుత్వం లో మంత్రి ఎస్ సవిత అక్రమాలకు పాల్పడు తోందని ఘాటుగా విమర్శలు చేశారు,దీనిపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు,స్పందించాలన్నారు,అలాగే జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పీ వెంటనే గోరంట్ల పెద్ద చెరువును తనిఖీ చేసి వెంటనే మట్టి మాఫియాపై చర్యలు తీసుకోవాలని, జేసిబీ లను,టిప్పర్లను సీజ్ చేయాలని డిమాండ్ చేశారు,అక్రమంగా మట్టి తరలిస్తే వైసీపీ నాయకులు నిరసన కార్యక్రమం చేపడతామని హెచ్చరించారు, ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ జయరామ్ నాయక్, ఎంపీపీ ప్రమీల మూర్తి, పట్టణ కన్వీనర్ మేదర శంకర్,సర్పంచ్ ఆంజనేయులు, రాణా ప్రతాప్ సింగ్, తోటాల ఆరిఫ్, శ్రీనివాసరెడ్డి,రాజేంద్ర ప్రసాద్, ఉప సర్పంచ్ శ్రీనివాసులు, ఎంపీటీసీ ఓబుల రెడ్డి, హరినాథ్ రెడ్డి,బాబావలి,ముసలి రెడ్డి,అతవుల్లా, కురుబ సత్యనారాయణ, లక్ష్మీనారాయణ యాదవ్, వేణుగోపాల్ రెడ్డి, మిలట్రీ భాష, భక్తర్ తో పాటు వైసీపీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.